


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
ఆగస్టు 25, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## సీఎం రేవంత్ వింటున్నారా.. బుల్డోజర్ న్యాయం అనాగరికమంటున్న ప్రియాంక గాంధీ



- ఆమోదయోగ్యం కాదు.. వెంటనే ఆపాలి
- చట్టం చేసే వారికి, ఉల్లంఘించే వారికి తేడా ఉండాలి
- ప్రభుత్వాలే నేరస్థుల్లా ప్రవర్తించొద్దు
- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక

2లో

## బేసిక్‌పై 50% పింఛన్



- యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ప్రకటించిన కేంద్రం
- చివరి 12 నెలల సగటు బేసిక్ పేపై 50% పెన్షన్
- 2004 ఏప్రిల్ 1 తర్వాత చేరిన వారికి వర్తింపు
- 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రయోజనం
- ఎన్‌పీఎస్‌లో కొనసాగడమా, యూపీఎస్‌లో చేరడమా అన్నది ఉద్యోగులే నిర్ణయించుకోవచ్చు

2లో



2లో

## హైడ్రా పేరుతో హైడ్రామా.. కూల్చివేతలపై కిషన్ రెడ్డి మండిపాటు



# కూల్చివేత

## నాగార్జున ఎన్ కన్వెన్షన్

**హైదరాబాద్ నగరంలోని మాదాపూర్ పరిధిలో ఉన్న తెలుగు సినీ నటుడు అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లోని అనధికారిక నిర్మాణాలను శనివారం హైడ్రా కూల్చేసింది. తెల్లవారుజామున పోలీసుల బందోబస్తుతో జీహెచ్ఎంసీ, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో, భారీ యంత్రాలతో హైడ్రా అధికారులు ఎన్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుని అక్రమ నిర్మాణాలను కూల్చేశారు. తమ్మిడికుంట చెరువుకు ఆనుకొని నిర్మించిన మరో రెండు షెడ్లను సైతం హైడ్రా కూల్చేసింది. ఎన్ కన్వెన్షన్‌లోని అక్రమ కట్టడాల కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఓ ప్రకటన విడుదల చేశారు. దానిలో పలు కీలక అంశాలను ఆయన పేర్కొన్నారు.**

**హైదరాబాద్ సిటీబ్యూరో**
**మాదాపూర్, ఆగస్టు 24**

ఖానామెట్ గ్రామ పరిధిలోని తమ్మిడికుంట చెరువు ఎఫ్‌టీఎల్ (ఫుల్‌ట్యాంక్‌లెవల్) పరిధిలో ఒక ఎకరా 12 గుంటలు, బఫర్ జోన్‌లో 2.18 ఎకరాల స్థలంలో అనధికారికంగా నిర్మాణాలు చేశారని, దీనిపై ఫిర్యాదులు రావడంతో కూల్చేసినట్టు కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. 2014లో హెచ్ఎండీఏ తమ్మిడికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయగా, 2016లో ఫైనల్ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు తెలిపారు. ప్రాథమిక నోటిఫికేషన్‌పై ఎన్ కన్వెన్షన్ యజమాన్యం హైకోర్టుకు వెళ్లిందని, చట్టప్రకారం నడుచుకోవాలని, ఎఫ్‌టీఎల్ నిబంధనలను పాటించాలంటూ ఆనాడు హైకోర్టు ఆర్డర్ ఇచ్చినట్టు తెలిపారు. ఆ తర్వాత ఎఫ్‌టీఎల్ సర్వే పూర్తిచేసి, ఆ నివేదికను ఎన్ కన్వెన్షన్ యజమాన్యానికి అధికారులు అందించారని తెలిపారు. అనంతరం కన్వెన్షన్ యజమాన్యం మియాపూర్ అదనపు జిల్లా జడ్జి కోర్టును ఆశ్రయించిందని, ఈ కేసు ఆ కోర్టులో పెండింగ్‌లో ఉన్నదని తెలిపారు. ఇది తప్పా.. ఏ కోర్టు కూడా స్టే ఆర్డర్లు ఇవ్వలేదని హైడ్రా కమిషనర్ వెల్లడించారు.

### జీహెచ్ఎంసీ అనుమతులు లేవు

ఎన్ కన్వెన్షన్ యజమాన్యం నిబంధనలు ఉల్లంఘించి 3.30 ఎకరాల్లో చేపట్టిన అనధికార నిర్మాణాలకు జీహెచ్ఎంసీ

(మిగతా 2వ పేజీలో)

- తెల్లవారుజాము నుంచే హైడ్రా ఆపరేషన్
- తుమ్మిడికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో
- 3.30 ఎకరాల్లో అక్రమ నిర్మాణాలు: రంగనాథ్
- ఫిర్యాదులు రావడంతోనే కూల్చివేత
- తుమ్మిడికుంట చెరువును ఆనుకుని ఉన్న నటుడు నాగార్జున ఎన్‌కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చేసిన దృశ్యం

# పింఛనుకు కొత్త పథకం

- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏకీకృత పింఛను వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి అమల్లోకి
- చివరి 12 నెలల మూలవేతనం సగటులో పింఛన్‌గా 50% పొందే వెసులుబాటు
- 25 ఏళ్ల సర్వీసుకు అంతమొత్తం.. 10 ఏళ్ల సర్వీసుకు కనీస పింఛను 10 వేలు
- ఆమోదించిన కేంద్ర మంత్రివర్గం.. 23 లక్షల మంది కేంద్ర ఉద్యోగులకు లబ్ధి
- రాష్ట్రాలు అమలు చేయాలని సూచన.. అమలైతే 90 లక్షలకు లబ్ధిదారుల సంఖ్య
- బయో ఈ-3 విధానానికి క్యాబినెట్ పచ్చజెండా.. విజ్ఞాన్ ధార పథకానికి ఆమోదం
- త్వరలో బయో విప్లవంకేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్



న్యూఢిల్లీ, : ఏకీకృత (యూనిఫైడ్) పింఛన్ పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీని వల్ల పదవీ విరమణ పొందే ఉద్యోగులకు ఇప్పుడు లభిస్తున్న ప్రయోజనాల కంటే.. ఏకీకృత పింఛన్ పథకం(యూపీఎస్)లో మరింత లబ్ధి చేకూరనుంది. రాష్ట్రాలు కూడా ఈ విధానాన్ని అమలు చేయాలని కేంద్రం కోరింది. శనివారం సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతోపాటు.. బయోఈ-3 విధానానికి క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. శాస్త్రసాంకేతిక రంగాల్లో మూడు వేర్వేరు పథకాలను కలిపి.. విజ్ఞాన్ ధార పథకంగా అమలు చేయాలని నిర్ణయించింది.క్యాబినెట్ భేటీ తర్వాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్వినీవైష్ణవ్ వివరాలను వెల్లడించారు. యూపీఎస్ ద్వారా సుమారు 23 లక్షల మంది ఉద్యోగలకు లబ్ధి చేకూరుతుందని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ విధానాన్ని అమలు చేస్తే.. లబ్ధిదారుల సంఖ్య 90 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పింఛన్ విధానాన్ని అమలు చేస్తామన్నారు. "ప్రస్తుతం పింఛన్ విధానాల బకాయిలు రూ.800 కోట్లుగా ఉన్నాయి. కొత్త పింఛన్ అమలుతో తొలి ఏడాది రూ.6,250 కోట్ల వరకు అదనంగా అవసరం ఉంటుంది.

## జైలునుంచి పిన్నెల్లి విడుదల

- ఘనంగా స్వాగతించిన వైకాపా శ్రేణులు
- అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టారన్న కాకాణి



## రాఖీలు కడితే.. నోటీసులు!

- కేటీఆర్‌కు దట్టి, రాఖీలు కట్టిన ఆరుగురు మహిళా కమిషన్ సభ్యులకు తాఖీదులు
- మహిళా కమిషన్ ఎదుట కేటీఆర్ హాజరు
- యథాలాపంగా చేసిన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేసినట్టు కమిషన్‌కు వివరించా
- మరోసారి రమ్మన్నారు.. తప్పకుండా వెళ్తా
- బీఆర్ఎస్ మహిళా నేతలపై కాంగ్రెస్ మహిళా నేతల దాడులను ఖండిస్తున్నా: కేటీఆర్



## డెంగీ డేంజర్ బెల్స్ 5,200 కేసులు 8 నెలల్లో..

- నిరుడు ఇదే కాలంలో 3,800
- 'హైరిస్క్'గా 10 జిల్లాలు
- సాధారణ జ్వరపీడితులూ భారీగానే..
- నెల రోజుల్లో 2.45 లక్షల మంది డెంగీ, మలేరియా, చికున్‌గున్యాపై
- వివరాలు వెల్లడించిన డీహెచ్ కార్యాలయం
- రాష్ట్రవ్యాప్తంగా డెంగీతో ముగ్గురి మృతి

# పింఛనుకు కొత్త పథకం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులకు ప్రస్తుతం ఉన్న జాతీయ పింఛన్ పథకం(ఎన్‌పీఎస్) నుంచి కొత్త పెన్షన్ స్కీమ్(యూపీఎస)కు మారేలా అవకాశం కల్పిస్తాం” అని ఆయన వివరించారు. ఇంతకు ముందే ఈ విధానం అమలుకు కసరత్తును ప్రారంభించామని, ఉద్యోగులు పలు అంశాలపై ఆందోళన వ్యక్తం చేస్తే.. ఆ మేరకు మార్పులు చేసి, అమల్లోకి తీసుకువస్తున్నామని చెప్పారు. ఈ అంశంపై అన్ని రాష్ట్రాల్లో 100కి పైగా సమావేశాలు నిర్వహించి, అన్నివర్గాలతో చర్చలు జరిపామన్నారు. ప్రభుత్వోద్యోగుల శ్రేయస్సు, సురక్షితమైన భవిష్యత్ కోసమే ఈ విధానాన్నితీసుకువచ్చినట్లు ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కొత్త పింఛన్ విధానం ఉద్యోగులకు గౌరవం, ఆర్థిక భద్రతను కల్పిస్తాయన్నారు. కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన ఏకీకృత పింఛన్ పథకం ఉద్యోగులకు పింఛన్ హామీని పెంచుతూ.. గ్రాట్యుటీ, ఇతర ప్రయోజనాలకు భరోసా ఇస్తోంది. ఆ వివరాలు.. పింఛన్‌కు భరోసా: కనీసం 25 సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసుకుని, రిటైర్ అయ్యేవారికి పదవీ విరమణకు ముందు 12 నెలలు తీసుకున్న బేసిక్ పే సగటులో 50్ల పింఛన్‌గా వస్తుంది.కనీసం 10 ఏళ్ల సర్వీసు పూర్తిచేసుకుని, రిటైర్ అయ్యేవారికి అనులోమానుపాతంలో పింఛన్ వస్తుంది. ఇది 25 ఏళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న వారితో పోలిస్తే.. తక్కువగా ఉంటుంది. అంటే.. పింఛన్ హామీ కనీసం రూ.10 వేలుగా ఉంటుంది.ఉద్యోగి మరణిస్తే.. పింఛన్‌లో 60% ఆయన/ఆమె కుటుంబ సభ్యులకు అందుతుంది.అఖిల భారత వినియోగదారుల ధరల సూచీ(ఏఐసీపీఐ-డబ్ల్యూ) ప్రకారం పింఛన్/కుటుంబ పింఛన్‌దారులకు కరువు ఉపశమనం లభిస్తుంది.రిటైర్ అయ్యాక.. గ్రాట్యుటీతోపాటు సత్వరం అదనపు లబ్ధి ఉంటుంది. దీన్ని సర్వీసులో ప్రతి ఆర్నెల్ల ప్రాతిపదికన లెక్కగడతారు. అంటే.. సర్వీసులో ఉండగా.. ప్రతి ఆర్నెల్లకు ఒక నెల జీతంంకరువు భత్యంలో పదో వంతు చొప్పున లెక్క కట్టి.. రిటైర్ అయిన వెంటనే ఆ మొత్తం ఇస్తారు. ఇది గ్రాట్యుటీకి అదనం.

**బయోఈ-3 విధానంతో ప్రగతి:** బయో ఉత్పాదక రంగాన్ని ప్రోత్సహించేలా బయోఈ-3 (బయోటెక్నాలజీ ఫర్ ఎకానమి, ఎన్విరాన్‌మెంట్, ఎంప్లాయ్‌మెంట్) విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బయో రంగంలో పరిశోధనలు, అభివృద్ధి, వ్యవస్థాపతకు ఈ విధానం దోహదపడుతుందని అశ్వినీవైష్ణవ్ వివరించారు.పారిశ్రామిక, ఐటీ విప్లవాల మాదిరిగా త్వరలో బయో విప్లవం రాబోతోందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల బయోటెక్నాలజీ, బయోసైన్స్ రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలున్నాయన్నారు. బయో కృత్రిమ మేధ(ఏఐ) హబ్‌లు, బయో ఉత్పాదక కేంద్రాలు, బయోఫౌండ్రీల ఏర్పాటుకు ఈ విధానం దోహదపడుతూ.. బయో రంగం వాణిజ్యీకరణకు వేగంగా అడుగులు పడతాయన్నారు.గ్రీన్ గ్రోత్ ద్వారా బయో ఎకానమి నమూనాలకు ప్రాధాన్యత లభిస్తుందని, ఈ విధానంతో భారతదేశ నైపుణ్య శ్రామికశక్తి విస్తరణను సులభతరం చేయడమే కాకుండా.. ఉద్యోగాల సృష్టికి దోహదపడుతుందని వివరించారు.“నెట్ జీరో కార్బన్ ఎకానమి, లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలను ఈ విధానం మరింత బలోపేతం చేస్తుంది. బయోఈ-3 విధానం ప్రపంచ సవాళ్లను ఎదుర్కొంటూ.. మరింత స్థిరమైన, వినూత్నమైన భవిష్యత్తుకు మార్గాన్ని సుగమం చేస్తుంది.వికసిత్ భారత్ కోసం బయో-విజన్‌ను నిర్దేశిస్తుంది. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఆహార భద్రత, మానవ ఆరోగ్యానికి సంబంధించిన క్లిష్టమైన సామాజిక సమస్యలకు పరిష్కారంగా ఈ విధానం ఉంటుంది. పారిశ్రామికీకరణలో పెట్టుబడులకు ఉపకరిస్తుంది” అని అశ్వినీవైష్ణవ్ వ్యాఖ్యానించారు.

# జైలునుంచి పిన్నెల్లి విడుదల

(మొదటి పేజీ తరువాయి)

నెల్లూరు: మాచర్ల మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం జైలు నుంచి విడుదలయ్యారు. ఈవీఎం ధ్వంసం, హత్యాయత్నం కేసులో ఆయనకు శుక్రవారం ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేయగా.. శనివారం బెయిల్ పత్రాలు జైలు అధికారులకు అందడంతో ఆయన్ను విడుదల చేశారు. జైలు నుంచి బయటకు వచ్చిన ఆయనకు వైసీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. పిన్నెల్లిని మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, అనిల్ కుమార్‌తో పాటు ఇతర స్థానిక నేతలు, కార్యకర్తలు ఆయన్ను పరామర్శించారు. అనంతరం పిన్నెల్లి కారులో బయలుదేరి మాచర్లకు వెళ్లిపోయారు. కాగా, సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజున పాల్వాయిగేట్ సమీపంలోని పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేసిన కేసుతో పాటు, పోలీసులపై దాడి కేసులో పిన్నెల్లిని జూన్ 26న పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి ఆయన నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగానే ఉన్నారు. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని పిన్నెల్లి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. అనంతరం శనివారం పిన్నెల్లికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రూ.50 వేలు విలువైన రెండు పూచీకత్తులు సమర్పించాలని.. పాస్ పోర్ట్ అప్పగించాలని తెలిపింది. అలాగే, ప్రతీ వారం స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎదుట సంతకం చేయాలని ఆదేశించింది. బెయిల్ మంజూరు కావడంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి పిన్నెల్లి విడుదలవుతున్న సందర్భంగా అక్కడకు పరామర్శకు వెళ్లిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పిన్నెల్లిపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారని.. చంద్రబాబును విమర్శించిన వారిపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. ఇలాగే చేస్తే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. చంద్రబాబు ఓడిపోతే హైదరాబాద్ వెళ్లిపోతారని అధికారులు ఇక్కడే ఉంటారని గుర్తుంచుకోవాలన్నారు. ’హైకోర్టు ఆదేశాలతో పిన్నెల్లి జైలు నుంచి విడుదలయ్యారు. పిన్నెల్లి వరుసగా నాలుగుసార్లు మాచర్ల నుంచి విజయం సాధించారు. అలాంటి వ్యక్తిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపడం దుర్మార్గం. ఆయన ఏం నేరం చేశారని దాదాపు 2 నెలలు జైల్లో పెట్టారు.?. కేసులకు మేం భయపడం. చాలాచోట్ల ఈవీఎంలు ధ్వంసం చేసినా పిన్నెల్లిపై మాత్రమే కేసు పెట్టారు. ఆయనపై మరిన్ని కేసులు నమోదు చేసి మళ్లీ జైలుకు పంపించాలని ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు ఈ విధంగా చేస్తే భవిష్యత్తులో అవన్నీ మళ్ళీ పునరావృతమవుతాయి. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. అధికారులు చట్టబద్ధంగా వ్యవహరించాలి. అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాం అని కాకాణి పేర్కొన్నారు.

# అచ్యుతాపురం సెజ్ బాధితులకు వైఎస్సార్‌సీపీ ఆర్థిక సాయం: బొత్స

(మొదటి పేజీ తరువాయి)

స్థాయి మరిచి కొంతమంది నేతలు విమర్శలు చేస్తున్నారు. వాటిని ప్రజలు గమనిస్తున్నారు. గత ఐదేళ్లలో ఏమి జరగలేదని మాట్లాడుతున్నారు. బాధితులను పరామర్శించడానికి చంద్రబాబు ఎందుకు రాలేదని మేము అడిగిన తర్వాత సీఎం కేజీహెచ్‌కు వచ్చారు. ఒక మంచి నీళ్లు బాటిల్ కూడా బాధితులకు ఇవ్వలేదు. ఎల్‌జీ పాలిమర్స్ ప్రమాదం జరిగిన వెంటనే మృతిచెందిన వారికి కోటి రూపాయల చెక్కు అందించాము. అప్పటికప్పుడు 30 కోట్లు సిద్ధం చేశాము.” అని బొత్స సత్యనారాయణ తెలిపారు.

# నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి)

అనధికారికంగా నిర్మాణాలు చేశారని, దీనిపై ఫిర్యాదులు రావడంతో కూల్చేసినట్టు కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. 2014లో హెచ్ఎండీఏ తమ్మిడికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయగా, 2016లో ఫైనల్ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు తెలిపారు. ప్రాథమిక నోటిఫికేషన్‌పై ఎన్ కన్వెన్షన్ యజమాన్యం హైకోర్టుకు వెళ్లిందని, చట్టప్రకారం నడుచుకోవాలని, ఎఫ్‌టీఎల్ నిబంధనలను పాటించాలంటూ ఆనాడు హైకోర్టు ఆర్డర్ ఇచ్చినట్టు తెలిపారు. ఆ తర్వాత ఎఫ్‌టీఎల్ సర్వే పూర్తిచేసి, ఆ నివేదికను ఎన్ కన్వెన్షన్ యజమాన్యానికి అధికారులు అందించారని తెలిపారు. అనంతరం కన్వెన్షన్ యజమాన్యం మియాపూర్ అదనపు జిల్లా జడ్జి కోర్టును ఆశ్రయించిందని, ఈ కేసు ఆ కోర్టులో పెండింగ్‌లో ఉన్నదని తెలిపారు. ఇది తప్పా.. ఏ కోర్టు కూడా స్టే ఆర్డర్లు ఇవ్వలేదని హైడ్రా కమిషనర్ వెల్లడించారు.

**జీహెచ్ఎంసీ అనుమతులు లేవు**

ఎన్ కన్వెన్షన్ యజమాన్యం నిబంధనలు ఉల్లంఘించి 3.30 ఎకరాల్లో చేపట్టిన అనధికార నిర్మాణాలకు జీహెచ్ఎంసీ ఎలాంటి అనుమతులు మంజూరు చేయలేదని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఇదే యజమాన్యం బిల్డింగ్ రెగ్యులరైజ్ స్కీమ్ (బీఆర్ఎస్)లోనూ తమ నిర్మాణాల రెగ్యులరైజ్‌కు ప్రయత్నించగా, అది తిరస్కరణకు గురయ్యిందని పేర్కొన్నారు. తమ్మిడికుంట చెరువుకు మాదాపూర్ పరిసర ప్రాంతాల్లోని నాలాలు అనుసంధానమై ఉన్నాయని, హైటెక్ సిటీ ప్రాంతంలో వరదనీరు నిలిచే సమస్య తీవ్రంగా ఉన్నదని తెలిపారు. ఒక పక్క చెరువు కబ్జాకు గురికావడంతో చెరువులో నీటి నిల్వ సామర్థ్యం 50 నుంచి 60 శాతం వరకు కుచించుకుపోయిందని, దీంతో భారీ వర్షాలు పడిన సమయంలో తమ్మిడికుంట చెరువు దిగువన ఉన్న ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని, పేద, మధ్య తరగతి కుటుంబాల ఇండ్లు నీటిలో మునిగిపోతూ తీవ్ర ఆస్తి నష్టానికి గురవుతున్నారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలోనే నిర్ణీత ప్రక్రియను అనుసరించి నీటిపారుదల, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి తమ్మిడికుంట చెరువులో అనధికారిక నిర్మాణాలను పూర్తిగా కూల్చివేశామని రంగనాథ్ చెప్పారు. తెలంగాణ హైకోర్టు శనివారం మధ్యాహ్నం ఈ కూల్చివేతలపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత ఘటనతో వచ్చే నెల వరకు వివాహ, ఇతర ఫంక్షన్ల నిర్వహణకు ఎన్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌ను బుక్ చేసుకున్న నిర్వాహకులు ఆందోళనలో పడ్డారు. ఇప్పటికే ఆహ్వాన పత్రికలు అందజేసిన వారు మరో ఫంక్షన్‌హాల్ కోసం వెతుకులాటలో పడ్డారు.



**అంగుళం భూమినీ ఆక్రమించలేదు!**

కోర్టు నుంచి స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ దానికి విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ కట్టడాలను కూల్చివేయడం బాధాకరమని ఎన్ కన్వెన్షన్ యజమాని, సినీ నటుడు అక్కినేని నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్య పూర్తిగా చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. అది పూర్తిగా ప్రైవేటు భూమి అని, అంగుళం కూడా చెరువు భూమిని తాము ఆక్రమించలేదని స్పష్టం చేశారు. తాజా పరిణామాల వల్ల తాము ఆక్రమణలు చేశామని, తప్పుడు నిర్మాణాలు చేపట్టామని ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉన్నదని, ఆ అభిప్రాయాన్ని పోగొట్టాలనేదే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎన్ కన్వెన్షన్ కూల్చివేత చర్యపై ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు.ఈ నిర్మాణ కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై కోర్టు స్టే కూడా మంజూరు చేసిందని తెలిపారు. అయినా అధికారులు పట్టించుకోకుండా చట్టవిరుద్ధంగా కూల్చివేతలు చేపట్టారని మండిపడ్డారు. కూల్చివేతకు ముందు తమకు ఎలాంటి నోటీసు కూడా జారీ చేయలేదని తెలిపారు. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా, ఒకవేళ కోర్టు తనకు వ్యతిరేకంగా తీర్పునిస్తే తానే స్వయంగా నిర్మాణాలను కూల్చివేసేవాడినని తెలిపారు. కానీ ఓ వైపు కోర్టులో కేసు నడుస్తుండగా, మరోవైపు స్టే ఉండగా అధికారులు చేసిన ఈ చట్ట విరుద్ధ చర్యలకు వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. కోర్టులో తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

# డిసెంబరు 1 నుంచి అమరావతి పనులు

నాలుగేళ్లలో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. శనివారం కృష్ణా జిల్లా కంకిపాడులో జరిగిన క్రెడాయ్ సౌత్‌కాన్-2024 సమావేశంలో ఆయన, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడారు. అమరావతితోపాటు సమాంతరంగా 26 జిల్లాలనూ అభివృద్ధి చేయాల ని సీఎం చంద్రబాబు ఆదేశించారని నారాయణ తెలిపారు. అమరావతి అభివృద్ధికి క్రెడాయ్ సహకరించాలని కోరారు. బిల్డర్లు కార్యాలయాల చుట్టూ తిరగకుండా లేఅవుట్లు, భవన నిర్మాణాలకు అనుమతులను సులభతరం చేస్తామని, సింగిల్ విండోలో ఇవ్వడానికి కృషిచేస్తామని, ఆన్‌లైన్ వ్యవస్థను సరళీకరిస్తామని చెప్పారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు ముఖ్యమంత్రి కావ డం అదృష్టమని శ్రీనివాస వర్మ అన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం సహకరిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు ఈ రెండు నెలల్లో ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు 13 మంది కేంద్ర మంత్రులను అనేక సార్లు కలిశారని తెలిపారు. రాజధాని అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరిన వెంటనే కేంద్రం రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వెళ్లిపోయిన నిర్మాణ రంగ సంస్థలు రాష్ట్రానికి తిరిగి రావాలని పిలుపిచ్చారు. తమ సమస్యలపై క్రెడాయ్ ప్రతినిధులు నిర్మలాసీతారామన్‌తో పాటు కేంద్ర మంత్రులతో చర్చించే అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు. బిల్డర్ల సమస్యల ను క్రెడాయ్ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల శివారెడ్డి మంత్రుల దృష్టికి తీసుకెళ్లా రు. కార్యక్రమంలో పెనమలూరు, విజయవాడ తూర్పు, సెంట్రల్ ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, గద్దె రామ్మోహన్, బొండా ఉమ, క్రెడాయ్ అఖిల భారత అధ్యక్షుడు బొమన్ ఇరానీ, మాజీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు శ్రీధర న్ స్వామినాథన్, జి.రామిరెడ్డి, రాజు శ్రీనివాసు, ప్రవీన్, ప్రదీప్, ఆళ్ల శివారెడ్డి, యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ హెడ్ ఎన్.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రాఖీలు కడితే.. నోటీసులు!

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావుకు రాఖీలు కట్టిన మహిళా కమిషన్ సభ్యులకు రేవంత్‌రెడ్డి సర్కారు నోటీసులు ఇచ్చింది. తెలంగాణ మహిళా కమిషన్ ఎదుట శనివారం హాజరైన కేటీఆర్‌ను సోదరుడిగా భావించి కమిషన్ సభ్యులు దట్టి, రాఖీలు కట్టారు. ఇటీవలే రాఖీ పండుగ జరగడంతో సోదరుడిగా భావించి కేటీఆర్‌కు ఆరుగురు సభ్యులు రేవతిరావు, అఫ్రోజ్ షాహీనా, గజ్జెల పద్మ, ఉమాయాదవ్, సూదమ్ లక్ష్మి, కొమ్రు ఈశ్వరి రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించారు. మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరైన కేటీఆర్‌కు కార్యాలయంలోనే రాఖీ కట్టడంపై కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆమె ఆదేశం మేరకు కమిషన్ కార్యదర్శి ఆ ఆరుగురు సభ్యులకు నోటీసులు జారీచేశారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద మాత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాఖీపౌర్ణమి రోజు రాఖీ కట్టారు. సోదరుడిగా భావించి కేటీఆర్‌కు రాఖీ కట్టిన మహిళా కమిషన్ సభ్యులపై మాత్రం రేవంత్‌రెడ్డి సర్కారు కక్ష సాధింపు చర్యలకు దిగడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులపై మహిళా కమిషన్ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కోరారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ప్రయాణాలపై ఇటీవల యథాలాపంగా చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చేందుకు శనివారం హైదరాబాద్‌లోని బుద్ధభవన్‌లో మహిళా కమిషన్ ఎదుట ఆయన హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చట్టాన్ని, మహిళలను, రాజ్యాంగబద్ధ సంస్థలను గౌరవించే వ్యక్తిగా మహిళా కమిషన్ ఎదుట హాజరైనట్టు చెప్పారు.

# డెంగీ డేంజర్ బెల్స్ 5,200 కేసులు 8 నెలల్లో..



హైదరాబాద్: డెంగీ కేసులు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. రాష్ట్రంలో డెంగీ వ్యాప్తిరేటు 7 శాతానికి చేరుకుంది. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఆగస్టు 22 వరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,246 డెంగీ కేసులు నమోదయ్యాయి. ఆగస్టు మూడో వారానికే కేసుల సంఖ్య ఐదు వేలు దాటడం గమనార్హం. నిరుడు ఆగస్టు చివరి నాటికి 3,861 కేసులు నమోదయ్యాయి. అంటే.. నిరుటితో పోల్చితే 35 శాతం మేర కేసుల సంఖ్య పెరిగిందన్నమాట! రాష్ట్రంలో డెంగీ, మలేరియా, చికున్‌గున్యా కేసుల వివరాలను రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకుల కార్యాలయం శనివారం విడుదల చేసింది. ప్రధానంగా పది జిల్లాల్లో డెంగీ తీవ్రత ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. వాటిని హైరిస్క్ జిల్లాలుగా గుర్తించారు. వీటిలో హైదరాబాద్‌లో అత్యధికంగా 1,697 డెంగీ కేసులు నమోదయ్యాయి. సూర్యాపేటలో 416, మేడ్చల్‌లో 405, ఖమ్మంలో 346, నల్లగొండలో 322, నిజామాబాద్‌లో 243, రంగారెడ్డిలో 222, జగిత్యాలలో 147, సంగారెడ్డిలో 115, వరంగల్‌లో 102 కేసులు నమోదయ్యాయని ప్రజారోగ్య శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఇప్పటివరకు డెంగీతో ఒక్కరూ కూడా చనిపోలేదని ప్రజారోగ్య సంచాలకుల కార్యాలయం చెబుతోంది. వాస్తవానికి ఇప్పటికే డెంగీ మరణాలు నమోదు అవుతున్నాయి.అయితే డీహెచ్ చెప్పేలెక్కలకు క్షేత్రస్థాయిలో నమోదయ్యే కేసులకు భారీగా వ్యత్యాసం కనిపిస్తోంది. నాలుగు రోజుల క్రితం ఒక్క రోజే ఐదుగురు డెంగీతో మరణించారు. జిల్లాల్లో ప్రతిరోజూ డెంగీ మరణాలు నమోదు అవుతున్నాయి. రాష్ట్రంలో వైరల్ జ్వరాలు విజృంభణ కొనసాగుతోంది. కొన్ని పల్లెల్లో ఇంటికొకరు చొప్పున మంచం పట్టారు. కానీ వైద్యశాఖ లెక్కల ప్రకారం ఇప్పటివరకు 2,45,111 మందే జ్వర బాధితులున్నట్లు గుర్తించారు. ఈ ఏడాది జూలై 23 నుంచి ఆగస్టు 22 వరకు రాష్ట్రవ్యాప్తంగా వైద్యశాఖ ఇంటింటా సర్వే నిర్వహించింది. మొత్తం 1,27,49,028 గృహాలను సందర్శించినట్లు ప్రజారోగ్య శాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఇంటింట జ్వర సర్వేలో మొత్తం 3.91 కోట్ల మందిని స్క్రీనింగ్ చేశామని, అందులో 2.45 లక్షల మంది జ్వర బాధితులున్నట్లు డీహెచ్ కార్యాలయపు లెక్కలు పేర్కొన్నాయి. ఇక చికెన్‌గున్యా కేసులు కూడా ఎక్కువగానే నమోదవుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు మూడోవారం వరకు రాష్ట్రవ్యాప్తంగా 106 చికున్‌గున్యా కేసులొచ్చాయి. మొత్తం 2036 నమూనాలను పరీక్షించగా ఆ కేసులొచ్చినట్లు లెక్కలు చెబుతున్నాయి. రాష్ట్రంలో చికున్‌గున్యా హైరిస్కలో ఉన్న జిల్లాల్లో జాబితాలో హైదరాబాద్, వనపర్తి, మహబూబ్‌నగర్ ఉన్నాయి. ఈ మూడు జిల్లాలోనే 75 కేసులు నమోదయ్యాయి. నిజానికి చికున్‌గున్యా కేసుల సంఖ్య కూడా వైద్యశాఖ వెల్లడించిన దానికంటే వందలరెట్లు ఎక్కువగా ఉన్నాయి. మలేరియా కేసులు ఆగస్టు మూడోవారం నాటికి తెలంగాణ వ్యాప్తంగా 188 వచ్చాయి. మొత్తం 22.79 లక్షల నమూనాలను పరీక్షించగా ఆ కేసులు వచ్చినట్లు గణాంకాలు పేర్కొన్నాయి. సీజనల్ వ్యాధుల నియంత్రణ, అవగాహనపై వేసవిలోనే ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలి. కట్టుదిట్టమైన ప్రణాళికలతోనే ఇది సా?ధ్యమవుతుంది. కానీ ప్రజారోగ్య శాఖలో అనుభవజ్ఞులైన ఉన్నతాధికారులు లేకపోవడంతో ఈ ఏడాది సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో ఒక్కరోజు కూడా పనిజేయని వారిని సీనియారిటీ పేరుతో ఉన్నత స్థానంలో కూర్చోబెట్టారని, దానికితోడు అనుభవరాహిత్యం కూడా ప్రధాన కారణమని, క్రైసిస్ మేనేజ్‌మెంట్‌ను హ్యాండిల్ చేయలేకపోవడం వల్లే సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**మంకీపాక్స్ నోడల్ కేంద్రంగా గాంధీ ఆస్పత్రి**



## ఈ సి విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 24:( వార్త మిర్రర్)

యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఈ సి విద్యాసాగర్ ఆదర్శపాఠశాల లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ప్రాంగణాల్లో చిన్నారులు గోపిక,శ్రీకృష్ణుడి వేషధారణలతోఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండెట్ కట్ల భాస్కర్ చారి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీ మాచిదేవుడు- మడేలయ్య దేవాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 24 :( వార్త మిర్రర్) నారాయణపూర్ మండల కేంద్రంలో కుర్మకొత్తగూడెం గ్రామంలోధ్వజస్తంభ ప్రతిష్ట, మాచిదేవుడు మడేలయ్య సీతాలమ్మ, ఈదమ్మ తల్లి మూడవ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామిఅనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల లింగస్వామి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, గణం అంజయ్య,రాచకొండ రమేష్ బాబు,బాలగోని మల్లేష్ గౌడ్, కుర్మా కొత్తగూడెం దేవాలయ కమిటీ, రజక సంఘ నాయకులు పాల్గొన్నారు



## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: KLR

### మహేశ్వరం నియోజకవర్గంలో ఉక్కుపాదంతో అణిచివేస్తాం

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ ఆగస్ట్ 24 : మహేశ్వరం నియోజకవర్గాన్ని డ్రగ్స్ రహిత సమాజంగా తయారు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని డ్రగ్ కంట్రోల్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, పోలీసులు సమన్వయంతో పనిచేసి డ్రగ్స్, గంజాయి అమ్మే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు సైతం ఉన్నతమైన లక్ష్యం పెట్టుకుని మద్యానికి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు కేఎల్ఆర్. సమాజంలో పెరుగుతున్న క్రైమ్ కు కారణం డ్రగ్స్, మద్యమేనన్నారు కిచ్చెన్నగారు. త్వరలో తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా యువత, విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని లక్ష్మారెడ్డి అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు బాగా చదువుల్లో రాణించి ఉన్నతమైన స్థానంలో ఉండాలని కేఎల్ఆర్ ఆకాంక్షించారు.





## పలువురిని పరామర్శించిన బండి సదానందం

మందమర్రి ఆగస్ట్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన యాదవ సంఘం సీనియర్ నాయకుడు అల్లంలా చంద్రయ్య యాదవ్ కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ నేత, అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రయ్య చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు. అనంతరం చంద్రయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా నార్లాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నాయక్ పోడు సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి పెద్ది రాజన్న అత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు బొలిశెట్టి రాధమ్మ కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలతో భవిష్యత్తు నాశనం

### -యువత మత్తుకు దూరంగా ఉండాలి

### -బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్






మందమర్రి ఆగస్ట్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి, మాదకద్రవ్యాలు సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు వ్యసనాలకు ఆకర్షితులై, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఉత్తర్వుల మేరకు మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఆదేశానుసారం శనివారం జిల్లాలోని బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో గంజాయి, మాదకద్రవ్యాల వాడుకం, వాటి వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ, గంజాయి తదితర మాదకద్రవ్యాలపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని, గంజాయి, మాదకద్రవ్యాలు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు వ్యసనాలకు యువత ఆకర్షితులై, జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. బెల్లంపల్లి పట్టణంలో ఎవరైనా గంజాయి అమ్మిన, పీల్చిన, పోలీసుల దృష్టికి తీసుకురావాలని, గంజాయి మహమ్మారి నిర్మూలనలో తమ వంతుగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులు భారత ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులందరూ స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా, ఉన్నత చదువులు చదువుకొని, జీవితంలో మంచి స్థాయికి వచ్చి, వారి తల్లిదండ్రులకు, చదువుకున్న విద్యాసంస్థలకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం ఇటీవల యాంటీ డ్రగ్స్ అంశంపై నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 2టౌన్ ఎస్ఐ మహేందర్, పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇటిక్యాల ఉన్నత పాఠశాల లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### భారతదేశం సర్వమత సమ్మేళనానికి ప్రతిరూపం

### గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 24

రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ముందుస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ ఉట్టికొట్టె కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ అవతారంలో పరమాత్మ సర్వ మానవాళి శ్రేయస్సు కోసం పనిచేస్తూ గీతను ఉపదేశించాడని, దేవుడు ఒకడేనని దేవుడిని హిందువులు శ్రీకృష్ణుడిగా, ముస్లీం లు అల్లాహ్ గా, క్రైస్తవులు జీసస్ గా ఎవరికి ఏ రూపం నచ్చితే ఆ రూపాన్ని సేవించు కుంటారని, కేవలం భారతదేశంలో మాత్రమే సర్వమత సమ్మేళనం, సామరస్యత కనిపిస్తుందని అన్నారు. దుష్టశిక్షణ శిష్ట రక్షణ కు పరమాత్ముడు శ్రీకృష్ణుడిగా అవతరించాడని అన్నారు. విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణ దాల్చి కోలాటం చేస్తు నృత్యాలు చేసారు. పిల్లలకు మిఠాయిలు బిస్కెట్స్



అందజేశారు. వేషధారణ చేసిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు గా పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, పునుగోటి హన్మంతరావు, ముక్కెర శేఖర్, ఎద్దండి రమేష్ రెడ్డి, పర్లపెల్లి స్వర్ణలత, బూర్ల శ్రీలత, రౌతు నీరజ, సీడెం లింగయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కళాశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

మందమర్రి ఆగస్ట్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని సింగరేణి బాలికల జూనియర్, మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు శ్రీకృష్ణ, గోపికల వేష ధారణలు ధరించి, ఎంతో ఉత్సాహంగా ఆటపాటలతో ఉల్లాసంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాలల కరస్పాండెంట్ హీరాలాల్ ఉపాధ్యాయ మాట్లాడుతూ, కళాశాలలో విద్యార్థినిలు పండుగలకు సంబంధించిన కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించుకోవచ్చునని, వాటికి కళాశాల నుండి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్ సుష్మా , రాజేష్, కళాశాలల అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

మందమర్రి ఆగస్ట్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో వీక్షకులను విశేషంగా అలరించారు. అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమం,కోలాటంతో నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్ మాట్లాడుతూ,పిల్లలు శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలో నృత్యాలు చేసి, ఆటపాటలతో గడపడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలని, ప్రతి పండుగను పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజిఎం కే రాజు, డీన్ ఇలియాజ్, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎర్ర సంపత్, ప్రైమరీ ఇంచార్జ్ సునీత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



మంగపేట మండలములో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నీ శనివారం వేమా సురేష్, వడ్ల కొండ వీరయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. సీనియర్ జర్నిస్టులు సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం స్వామి, వడ్లకొండ శ్రీనివాస్,ఎండ్,ఇస్సాక్, ఇప్పాల నరేష్, కురుమెళ్ళ శ్యామ్, పల్లపు రమేష్, పోలసాని శ్రీనివాసరెడ్డి, రఫీ మరి కొంత మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.



## పండుగల విశిష్టత తెలిపేందుకే వేడుకల నిర్వహణ

### -గ్రీన్ వుడ్ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రమోహన్

మందమర్రి ఆగస్ట్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి

పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలనే లక్ష్యంతో ప్రతి పండుగను పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని గ్రీన్ వుడ్ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రమోహన్ తెలిపారు.మండలంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో వీక్షకులను విశేషంగా అలరించారు. అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమం,సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్ మాట్లాడుతూ,పిల్లలు శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలో నృత్యాలు చేసి, ఆటపాటలతో గడపడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈసందర్భంగా వీరిని పాఠశాల డైరెక్టర్ భరద్వాజ నాయుడు, ఏజిఎం పవన్ కుమార్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఏఓ కుద్దూస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఓయూలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 24 ....ఉస్మానియా యూనివర్సిటీలో తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జన కార్యక్రమం 9వ రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా.రామచంద్రు నాయక్, ఎమ్మెల్యే రాందాస్ నాయక్,అతిథులుగా ఓయూ రిజిస్ట్రార్ ప్రో. లక్ష్మీనారాయణ ఓఎస్డి రెడ్యా నాయక్ పాల్గొని మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తీజ్ బంజారా ఆడబిడ్డలు నిష్ఠతోని,భక్తి శ్రద్ధలతో, పవిత్రమైన ప్రకృతిని కొలిచే పండుగ అని సమాజంలో అందరూ బాగుండాలి, మంచి పంటలు పంటలు పండాలి,అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రకృతిని పూజించే పండుగ అన్నారు. ఆడబిడ్డలు తొమ్మిది రోజులు గోధుమలకు నీళ్లు పోసి నారును పెంచి తొమ్మిదవ రోజున నిమజ్జనం చేయడం జరుగుతుందని తెలిపారు.ఓయూలో తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓయూ ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రో. మంగు నాయక్,ప్రొఫెసర్లు భీమా నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీను చౌహాన్, రామచంద్రనాయక్, విజయచరణ్, రమాదేవి, సూర్య ధనుంజయ్,సుశీల, బాలు నాయక్, సక్రాం, విజయ్, విజయ్ నాయక్,పద్మ, విద్యార్థి నాయకులు డా కరాటే రాజు నాయక్, నెహ్రూ నాయక్, కార్యక్రమ నిర్వాహకులుగా శరత్ నాయక్ సుబ్బు నాయక్ అశోక్ నాయక్ విజయ నాయక్ రమేష్ రాథోడ్, హనుమంతు, సతీష్, వినోద్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గ్రామీణ ఆర్థిక పరిస్థితులపై విశ్లేషణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 24 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల జగిత్యాల రెండవ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులు గ్రామీణ ఆర్థిక పరిస్థితులు విశ్లేషణపై కోర్సులో భాగంగా ప్రాంతీయ పరిశోధనా స్థానం దత్తత గ్రామమైన అల్లీపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ప్రధాన పంటల గురించి రైతుల వద్ద నుండి పంటల సాగు ఖర్చులు గురించి విద్యార్థులు సమాచారం సేకరించారు. అలాగే అల్లీపూర్ రైతు ఉత్పాదక సంస్థలో (ఎఫ్ఇఒ) లో వయ్యారిభామ కలుపు మొక్కల వల్ల జరిగే నష్టాలు గూర్చి శాస్త్రవేత్తలు డాక్టర్ డి ఏ రజనీ దేవి, డాక్టర్ రవి మృతిక శాస్త్రవేత్త వివరించారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న వయ్యారిభామ కలుపు మొక్కలను విద్యార్థులు తొలగించారు. ఈ కార్యక్రమంలో దత్తత గ్రామ ఇన్చార్జ్ డి ఏ రజనీదేవి, మృతిక శాస్త్రవేత్త డాక్టర్ రవి, అగ్రి హబ్ రూరల్ కోఆర్డినేటర్ టి రంజిత్ కుమార్, ఎఫ్ఈఓ అధ్యక్షుడు అత్తినేని శంకర్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.




## వాకర్స్ అసోసియేషన్ ఫిర్యాదుకు స్పందించిన సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ సుభాష్

సికింద్రాబాద్ వార్త మిర్రర్ ఆగస్ట్ 24...లాలాపేట్ లోని ప్రొఫెసర్ జైశంకర్ స్టేడియం, లాలాపేట్ ప్లేగ్రౌండ్, పార్కును పరిశీలించినందుకు డిప్యూటీ కమిషనర్ సుభాష్, స్పోర్ట్స్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, డి ఈ వెంకటేష్,మరియు ఇతర ఆరోగ్య అధికారులకు కృతజ్ఞతలని వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు . ఇటీవల లాలాపేట్ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంవాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టేడియంలో నెలకొన్న అసాంఘిక కార్యక్రమాలపై సికింద్రాబాద్ డీసీ కి వినతి పత్రం అందజేశారు. దీంతో స్పందించిన ఆయన శనివారం స్టేడియాన్ని సందర్శించారు. స్టేడియంలో జరుగుతున్న అవకతవకలు. ఇతర కార్యక్రమాలపై ఆరా తీశారు.



## బాలాపూర్ యువకుడి హత్య కేసు ఛేదించిన పోలీసులు మీడియాకు వివరాలు వెల్లడించిన ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిది ఆగస్ట్ 24 : రంగారెడ్డి జిల్లా బాలాపూర్ పరిధిలోని ఓ హొటల్ వద్ద జరిగిన యువకుడి హత్య కేసును పోలీసులు ఛేదించారు.ఈ ఘటనతో సంబంధం ఉన్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు.వారి నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, 3 బైకులు ,6 సెల్ఫోన్లు స్వాధీన పరుచుకున్నట్లు ఎసిపి లక్ష్మీకాంత్ రెడ్డి మీడియాకు తెలిపారు.ఆపరేషన్ లో పాల్గొన్న సిబ్బందిని ఆయన అభినందించారు.



## గిరిజన గురుకుల రెసిడెన్షియల్ స్కూల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్

### బోధన సిబ్బంది నిర్లక్ష్యం, నాణ్యమైన ఆహారం ఇవ్వకుంటే తగు చర్యలు తప్పవు

మిర్యాలగూడ, ఆగస్టు 24:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాల, జూనియర్ కళాశాలను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎ.శరత్ శనివారం ఆకస్మిక తనిఖీలు చేశారు. వంట గదులలో అన్నం, కూరలు, చారు రుచి చూశారు. స్టోర్ రూం కూరగాయలను చూసి మంచి కూరగాయలు సరఫరా చేయాలన్నారు, డైనింగ్ హాల్, గురుకులంలో హాస్టల్ విద్యార్థులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలలో పని చేస్తున్న బోధన సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వహించారని గమణించానని తెలిపారు. ఒకేసారి ఏడుగురు ఉపాధ్యాయులు లీవ్ పెట్టడం సరైన పద్ధతి కాదని, లీవ్ పెట్టిన వారి స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అలా ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ చేయాలని వారు చేయలేదని ఆరోపించారు. ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోవాలని సూచించారు. పౌష్టికాహారం అందించే కూరగాయలను వండక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ ధర ఉన్న కూరగాయలు సరఫరా చేసే కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ను కోరనున్నామని ఆయన తెలిపారు. ప్రతి గురుకులం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని హైదరాబాద్ నుండి తెలుసుకుంటూ ఉన్నామని, అనారోగ్యానికి గురి అయితే వైద్య సహాయం అందిస్తున్నారా లేదా తెలుసుకుంటున్నామని ఆయన అన్నారు. ప్రతి గురుకులంలో ఎఎన్ఎం ఉంటారని ప్రాథమిక చికిత్స అందిస్తున్నారని ఆయన తెలిపారు. గురుకులం ఆవరణలో ఖాళీ స్థలం ఉన్నందున మొక్కలు వారంలోపు నాటాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్సిఓ ఆగెస్టీన్, ప్రిన్సిపాల్ అజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎండీ. ముజీబుద్దీన్ లున్నారు.

# రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన శుభ సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, మంత్రి సీతక్క గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు

**నేడు రైతు రుణమాఫీ పై బిఆర్ఎస్ పార్టీ ధర్నాలు చేయడం హాస్యాస్పదం.**

**గత తెరాస పాలనలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తా అని వడ్డీ మాత్రమే మాఫీ చేసింది.**

**గత తెరాస ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామాని యువతను మోసం చేసింది.**

**తెరాస ప్రభుత్వ పాలనలో దళితలకు మూడు ఎకరాల భూమి ఇస్తామని దళితలను మోసం చేసింది.**

**రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తా అని మోసం చేసింది తెరాస ప్రభుత్వం కదా.**






ఏటూర్ నాగారం, ఆగస్టు 24, వార్త మిర్రర్, శనివారం రోజున పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, సీతక్క గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్ ముఖ్యఅతిధులుగా హాజరైనారు. ఈ సందర్బంగా మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం రెండు లక్షల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ చేసిందని, కాబట్టి ఈ శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి సీత కారు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాసులు పేల్చడం చేయడం జరిగింది. అదేవిధంగా బిఆర్ఎస్ శ్రేణులు కొంతమంది కుట్ర రాజకీయాలు పూనుకొని రుణమాఫీ కాలేదు అని రోడ్ ఎక్కి ధర్నాలు హాస్యాస్పదంంగా ఉందని అన్నారు. కుట్ర రాజకీయలు పూనుకునే తెరాస శ్రేణులను నేను ప్రశ్నిస్తున్న గత తెరాస రూపాయల వరకు రుణమాఫీ చేస్తానని కేసీఆర్ వడ్డీ మాత్రమే మాఫీ చేశారు, ఇంటికో ఉద్యోగం ఇస్తానని యువతను మోసం చేసింది ప్రభుత్వం కాదని ప్రశ్నించారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తాను మోసం చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానని రైతులను మోసం చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం కాదా లక్ష రూపాయల కోట్ల అవినీతి చేసిన కాలేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని మీకు తెలియదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ప్రజా సుభిక్షంగా, సంతోషంగా ఉన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా ప్రజలకు అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,మండలమండల నాయకులు,గ్రామ నాయకులు,మహిళా, యువజన, అన్ని అనుబంధ సంఘాల, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలందరూ పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు తమ ఆదాయంలో ప్రభుత్వ విద్య, వైద్యానికి అధిక నిధులను అందించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నా

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఒప్పుకున్న మిల్లర్లు

## రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్ ల కార్యవర్గాల ప్రమాణ స్వీకారోత్సవం




మిర్యాలగూడ, ఆగస్టు 24:-( వార్త మిర్రర్) ఆసియా ఖండం, దేశంలోనే రైస్ ఇండస్ట్రీస్ కు మిర్యాలగూడ గుండెకాయ లాంటిదని, రైస్ మిల్లర్లు తమ ఆదాయంలో ఒక శాతం ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల మౌలిక వసతుల కల్పనకు రాజకీయాలకతీతంగా అందజేసి మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. శుక్రవారం రాత్రి మిర్యాలగూడ పట్టణంలోని వైష్ణవి గ్రాండ్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్ ల 2024-25 నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో ఆదర్శ నియోజకవర్గంగా మిర్యాలగూడను తీర్చిదిద్దాలనే సంకల్పంతో వినూత్న నేను నా మిర్యాలగూడ అనే స్వచ్ఛంద కార్యక్రమం ద్వారా అభివృద్ధి కార్యక్రమం ప్రారంభించామన్నారు. విద్య రైతు నేస్తం కింద నియోజకవర్గంలోని చిన్న, సన్న కారు పేద రైతుల పిల్లల కోసం గురుకుల పాఠశాల భవనం నిర్మాణానికి పదెకరాల స్థలం కేటాయిస్తానని ఇందుకు మిల్లర్లు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, రైస్ మిల్లర్లు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలకు, ఆస్పత్రులలో మౌలిక సదుపాయాలకు చేయూతనివ్వాలని, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికై, పేదల సంపూర్ణ ఆరోగ్యం కోసం దాతలుగా ముందుకు రావాలని, అంతా మీరై చేయాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ పిలుపునిచ్చారు. దీంతో చాలామంది రైస్ మిల్లర్లు ముందుకొచ్చి మిర్యాలగూడ అభివృద్ధి విషయంలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రకటించారు. రోటరీ క్లబ్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ టి. రాజశేఖర్ రెడ్డి ప్రపంచవ్యాప్తంగా వివిధ రకాల సేవలు అందిస్తున్న ఏకైక సంస్థ రోటరీ క్లబ్ అని అన్నారు. పోలియో రహిత ప్రపంచం ఏర్పాటుకు రోటరీ క్లబ్ సంస్థ 18 వేల కోట్లు ఖర్చు చేసి సేవలందిస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సేవలు అందించాలన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ మాట్లాడుతూ పేద ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు రోటరీ క్లబ్ ముందుండాలన్నారు.కీర్తి రైస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ పార్ట్ నర్ రేపాల అంతయ్య రోటరీ క్లబ్ అధ్యక్షులుగా ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలుగా రేపాల అనంతలక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. రైస్ మిల్లర్లు, రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ లీడర్లు రేపాల అంతయ్య అనంతలక్ష్మిలను ఘనంగా సన్మానించారు. ప్రధాన కార్యదర్శిగా చార్టర్ అకౌంటెంట్ యారాగొర్ల నరేందర్, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా యారాగొర్ల మౌనిక, కార్యవర్గం సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఎం. సుమిత్రా కుమార్, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రేపాల మధుసూదన్, జిల్లా నాయకులు డాక్టర్ బండారు కుశలయ్య,అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణ చౌదరి, మాజీ అధ్యక్షులు మంచుకొండ వెంకటేశ్వర్లు, రాయపూడి భవాని, ఉమాశేఖర్, రంగా హరినాథ్, రంగా రంజిత్, కర్నాటి లక్ష్మీనారాయణ, గుడిపాటి నవీన్, రాజేందర్, చార్టర్ అకౌంటెంట్ గౌరు దయాకర్, సీతాకుమారి, సుబ్రహ్మణ్యం, రాయపూడి లవ కుమార్, చిల్లంచర్ల శ్రీనివాస్, కుకడపు రామ్మూర్తి, రైస్ మిల్లర్స్ రేపాల పురుషోత్తం, రేపాల వెంకటేష్ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుంటా మహర్షి రైస్ ఇండస్ట్రీస్ గుడిపాటి శ్రీనివాస్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ పిలుపు మేరకు ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుంటామని, మహర్షి రైస్ ఇండస్ట్రీస్ చైర్మన్ గుడిపాటి శ్రీనివాస్, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు గుడిపాటి అనితలు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి ఉన్నత చదువుల కోసం తమ వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామని శ్రీనివాస్ అనితలు పేర్కొన్నారు.



## కరెంట్ షాక్ తో మేకపోతు మృతి.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి ఆగస్టు 24:

జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని ఒడ్డాడు గ్రామంలో మేకల గంగాధర్ అను వ్యక్తి తన మేకలను గడ్డి మేయడానికి శనివారం రోజున ఊరి చివరకు తీసుకువచ్చాడు. తన మందలో ఒకటి అయినా మేకపోతు ట్రాన్స్ఫారం నెంబర్ ఎస్ ఎస్ 7 గల ట్రాన్స్ఫారం గద్దె ప్రక్కన ఉన్న గడ్డిని మేస్తూ గద్దె పైకి ఎక్కేసరికి పక్కనున్న 11 కె.వి వైరు తాకి మేక పోతూ అక్కడికక్కడే మృతి చెందింది.మేకల కాపరి గంగాధర్ చనిపోయిన మేకపోతు సుమారు 15 వేల రూపాయలుఉంటుందని ప్రభుత్వము తనను ఆదుకోవాలని కోరాడు. ఇలాంటి ప్రమాదాలు మరల జరగకుండా ఉండటానికి ట్రాన్స్ఫారం చుట్టూ కంచెను అమర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## రుణమాఫీ కానీ రైతులు ధర్నాకు తరలి రావాలి.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి ఆగస్టు 24:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రుణం ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాము అని హామీ ఇచ్చారు.కానీ ఇప్పుడు కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు. అందుకని చెప్పి ఆగస్టు 29వ రోజున నిర్వహించే రైతు ధర్నా రాస్తారోక కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి సంఘ అధ్యక్షుడు నోముల నరసింహారెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చాడు. శనివారం రోజున మండలంలోని తంబారావుపేట గ్రామంలో రైతులతో సమావేశమై ఈ సందర్భంగా ఆయన రైతులకు 29వ తేదీన జరగబోయే రైతు ధర్నాలో పాల్గొవాలని కోరాడు.



## సాయి జీనియస్ హై స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగష్టు 24

కోరుట్ల పట్టణం లోని సాయి జీనియస్ హై స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇట్టి సందర్భంగా చిన్నారులు చిన్ని కృష్ణులు గోపికల వేషధారణలతో అందరిని అలరించారు. కురుక్షేత్రాన్ని నడిపించిన శ్రీకృష్ణుని జన్మదిన సందర్భంగా జరుపుకునే కృష్ణాష్టమి వేడుకలు అందర్నీ ఆకట్టుకున్నాయి. దీనిలో భాగంగా పిల్లలు సాంస్కృతిక కార్యక్ర మాలు చిన్ని కృష్ణుని ఉట్టి కొట్టే కార్యక్రమం అందర్నీ అలరించాయి. ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ చౌకి రమేష్ , ప్రిన్సిపాల్ చౌకి సుధా రాణి , ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

మందమర్రి ఆగస్ట్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి

మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ పరిదిలోని మందమర్రి (వి) గ్రామంలో 10 మంది నిరుపేదలకు శనివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి ఇబ్రహీం,అధ్యక్షులు పెద్ది రాజన్న లు మాట్లాడుతూ ప్రతినెల మా ఊరు సేవా సంఘం తరపున నిరుపేదలను గుర్తించి సంఘం ఆధ్వర్యంలోబి సేవ చేయడం జరుగుతుందని అన్నారు.ఎవరైనా దాతలు సంఘం ఆధ్వర్యంలో వస్తు రూపంలో పేదవారికి డొనేట్ చేయవచ్చని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామాల పురోగతిపై అధికారులు దృష్టి సారించాలి

### అంటు వ్యాధులు,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### ఎంపిడిఓలు,పంచాయతీ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ ఆగస్టు 24 వార్త మిర్రర్ దేవరకొండ నియోజక వర్గంలో నేరేడుగొమ్ము,దేవరకొండ, డిండి మండలాల పరిధిలో ఉన్న గ్రామాలలో మౌళిక సదుపాయాల, గ్రామాల పారిశుద్ధ్యం పై శనివారం నాడు దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షా కాలం నేపథ్యంలో మురుగునీరు రోడ్డుపైకి రాకుండా, మురుగు కాల్వల్లో మురుగు నీరు సక్రమంగా పారేలా గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యతాయుతంగా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.రోడ్ల ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించి,శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు.దోమల నివారణ కోసం ఫాగింగ్ చేపట్టాలని ఆదేశించారు.కురుస్తున్న వర్షాల కారణంగా దోమలు, అంటు వ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ప్లాస్టిక్ నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.గ్రామాలలో దోమలవ్యాప్తి ఎక్కువగా ఉండి డెంగ్యూ, టైఫాయిడ్ తదితర జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రజలు సహకరిస్తే ఆరోగ్య దేవరకొండ సాకారం చేసి చూపిస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే బాలు నాయక్ హెచ్చరించారు.ప్రతి రోజు క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టడంతోపాటు ప్రజలను చైతన్యం చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ సూచించారు.ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులు కార్యదర్శులతో కలిసి సమావేశం నిర్వహించి,గ్రామాల పురోగతిపై దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి, డిండి ఎంపీడీవో డానియెల్,దేవరకొండ ఎంపీడీవో నీలిమ,నేరెడుగొమ్ము ఎంపీడీవో ప్రవీణ్ శ్రీదర్,పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని కనిగిరి చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్

### డాక్టర్ లు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వ పరమైన చర్యలు తప్పవు



దేవరకొండ ఆగస్టు 24 వార్త మిర్రర్ ప్రభుత్వ దవాఖానాలో ప్రవాసాల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచందర్ రావు తెలిపారు. శనివారం దేవరకొండ ఏరియ ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్,ఓపి, జనరల్, గైనిక్ వార్డులను, ఇన్ పేషెంట్,ఔట్ పేషంట్, వార్డును పరిశీలించారు. ప్రతిరోజు ఎన్ని కాన్పులు చేస్తున్నారు అదనపు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. వైద్యులు , మరియు సిబ్బంది రిజిస్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఓపీలో ఎంతమంది వచ్చారు?, ఇప్పటిదాకా ఈ నెలలో ఎన్ని ప్రవాసాలు జరిగాయి? మత్తు డాక్టర్ విషయాలని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ ఆవరణలో స్వచ్ఛత,పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా పై ప్రత్యేక దృష్టి పెట్టి, టెస్టులు నిర్వహించి మందులు అందించాలని సూచించారు. 24 గంటలు అనస్తేషియా ఉండేటట్లు చర్యలు తీసుకుంటానని అన్నారు. వైద్య సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ఉండాలని అన్నారు. ఆస్పత్రిలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీధితోపాటు ఇంచార్జ్ సూపరిడెంట్ మంగ్త నాయక్, డాక్టర్ రంజిత్, డాక్టర్ శశికళ, మున్సిపల్ ఏఈ రాజు , ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సౌకర్యం లేని కోయపోష గూడెం

### -అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు అరచేతుల్లోనే

### -బురదలో నాట్లు వేసి నిరసన



మందమర్రి ఆగస్ట్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి జిల్లాలోని దండేపల్లి మండలం మాకులపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఆదివాసి గూడెం అయిన కోయపోష గూడెం కు రోడ్డు సౌకర్యం లేక ఆదివాసీలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి తెలిపారు. శనివారం ఆయన గ్రామాన్ని సందర్శించి, గ్రామస్తులైన ఆదివాసీ లతో కలిసి బురదలో నాట్లు వేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెయిన్ రోడ్డు నుంచి గూడెం వరకు వెళ్లే మట్టి దారి ఏ చిన్న వర్షం పడ్డ బురద గుంతలతో ఉంటుందని, దీంతో గూడెం ప్రజలకు అత్యవసర పరిస్థితులు ఏర్పాడ్డ,లేదా వైద్య అవసరాలు ఏర్పడితే ఎటు వెళ్లలేని దుస్థితిలో ఆదివాసులున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఈ గూడెం ఏర్పాడి 100 సంవత్సరాలు దాటిపోయిన నేటికీ కనీసం రోడ్డు సౌకర్యం లేకపోవడం శోచనీయమని తెలిపారు. ఆ మట్టి దారి పైన ఆధారపడి వందలాది మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారని, వ్యవసాయ అవసరాలకోసం వచ్చే ఎడ్ల బండ్లు,వాహనాలతో ఆ దారిపై నడవలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఆదివాసీల జీవితాల్లో మార్పు రావడం లేదనడానికి ఈ రోడ్డే నిదర్శనమని తెలిపారు.వెంటనే సౌకర్యార్థం కోయపోష గూడెం గ్రామానికి సీసీ రోడ్డు లేదా తారు రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తక్షణమే బురద గుంటలను పూడ్చివేయాలన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిదులు, అధికారులు ఆదివాసీల గోడు వినాలని, వారి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కనికరపు అశోక్, రజక సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, నాయకులు ఎల్లయ్య, రమేష్,వెంకటేష్ ,పోషన్న, సునీత, చిన్నారి,మహేశ్వరి, శ్యామల,సుజాత, ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.

# కుర్మిద్ద తండా మాజీ సర్పంచ్ మూడవత్ శాంతమ్మ మృతి

### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ 5 వేల ఆర్థిక సాయం

వార్త మిర్రర్, 24 , కల్వకుర్తి. కుర్మిద్ద తండా తాజా మాజీ సర్పంచ్ మూడవత్ శాంతమ్మ (68),శనివారం అకస్మాత్తుగా మృతి చెందారు. స్థానికుల , కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి భోజనం చేసిన తర్వాత నిద్రించిన ఆమె నిద్రలోనే తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా తండాలో ఆమె అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తాండా ప్రజల మన్ననాలు పొందారు. సిసి రోడ్లు స్మశాన వాటిక డంపింగ్ యార్డ్ పరిసరాల పరిశుభ్రత వంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల నుంచి శభాష్ అనిపించుకున్నారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ ఒక్కసారిగా అనంత లోకాలకు వెళ్లిపోవడంతో తాండా ప్రజలు కన్నీటి చంద్రమయ్యారు. ఆమెను కడసారిగా చూసేందుకు అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చివరిసారిగా తాండలోనే ఆమెకు కన్నీటితో వీడ్కోలు పలికారు. తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. మాజీ సర్పంచ్ శాంతమ్మ భౌతిక దేహానికి నివాళులర్పించిన ముఖ్య నేతలుకుర్మిద్ద తండా మాజీ సర్పంచ్ మూడవ శాంతమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న కల్వకుర్తి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలయ్య , సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, తాంఢ్ర మాజీ సర్పంచ్. బి. ఈశ్వర్, తాండ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు పూలమాలతో నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రకట సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జి.జైపాల్ యాదవ్ అందజేసిన 5000 రూపాయలను మృతి చెందిన మాజీ సర్పంచ్ భర్త కు అందజేయడం జరిగింది.





## శంకర్‌పల్లి ప్రధాన చౌరస్తాలో

## కారు - లారీ డీ... ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం

శంకర్‌పల్లి: ఆగస్టు 24: (వార్త మిర్రర్):

శంకర్‌పల్లి పట్టణ పరిధి ప్రధాన చౌరస్తాలో శనివారం కారు - లారీ ఢీ కొన్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ రోడ్డు నుండి శంకర్‌పల్లి ప్రధాన చౌరస్తాకు లారీ కారు ఒకదాని వెంబడి మరొకటి వస్తున్నాయి. చౌరస్తాకు రాగానే కారు లారీ చక్రాల కింద ఇరుక్కుంది. స్థానికులు కారును పైకి లేపి పక్కకు జరిపారు. కారు బాగా డ్యామేజ్ అయింది. ట్రాఫిక్ కు కొద్దిసేపు అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. లారీని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రమాదాలు జరగకుండా రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు వేయాలని స్థానికులు కోరుతున్నారు.



## రేవతి హై స్కూల్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

శంకర్పల్లి: ఆగస్ట్ 24: (వార్త మిర్రర్) రేవతి హై స్కూల్ లో శనివారం ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, శ్రీకృష్ణుడి,గోపికల వేషధారణలు ధరించి ఉట్టి కొడుతూ నృత్యాలు చేస్తూ అలరించారు. చిన్నపిల్లలు చేసిన అల్లరి చేష్టలు మరియు చిన్నారుల నృత్యాలు అందర్నీ ఆకర్షించాయి. రేవతి హై స్కూల్ కరస్పాండెంట్ వై.వి. శ్రీనివాస రావు గారు మాట్లాడుతూ ప్రతి పండుగకు సంబంధించి వాటి ప్రాముఖ్యతను చిన్నారులకు తెలిసేలా చేయడం చాలా సంతోషంగా ఉందని కోరారు. మరియు విద్యతో పాటు మన సాంస్కృతిక, సాంప్రదాయాల పండుగ ల గురించి విద్యార్థులకు తెలియజేయడం చాలా మంచిదని ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను ఉద్దేశించి ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రేవతి హై స్కూల్ ప్రిన్సిపాల్, రాజు సార్, అకాడమిక్ డైరెక్టర్ పావని మేడం,పి.ఇ.టి.ఇ.గణేష్, జోష్నా, అర్చన, సరిత రెడ్డి, శ్రీవాణి, రాజేశ్వరి, , శ్రీలక్ష్మి, లేఖన, మానస, లావణ్య, సంతోష ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## విస్డం కిడ్స్ వరల్డ్ ప్లే స్కూల్లో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 24 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో ని శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని విస్డం కిడ్స్ వరల్డ్ ప్లే స్కూల్లో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్ని నిర్వహించారు. కృష్ణుడి లీలలు, తన గొప్పతనాన్ని తలుచుకుంటూ విద్యార్థులు పలు పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ .ఎం రాజురెడ్డి మాట్లాడుతూ కృష్ణుడు మానవాళికి అందించిన గీత ఉపదేశము సరైన జీవన విధానాన్ని నేర్పుతుందని, శ్రీకృష్ణుడిని జగద్గురువుగా కొలుస్తారని ఈ సందర్భంగా తల్లి తండ్రి గురువులకు చిహ్నంగా ప్రతి విద్యార్థి మూడు మొక్కలు నాటాలని సూచించారు. విద్యార్థుల శ్రీకృష్ణ, గోపికల వేషధారణలు ఆకట్టుకున్నాయి. అనంతరం పిల్లల కేరింతల మధ్య ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నివేదితరెడ్డి, పోషకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గంజాయి డ్రగ్స్ నిర్మూలన పైన అవగాహన ర్యాలీ

కొండ మల్లేపల్లి ఆగష్టు 24 వార్త మిర్రర్ కొండమల్లెపల్లి మండల సమాఖ్య ఆద్వర్యంలో గంజాయి డ్రగ్స్ నిర్మూలన పైన అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత, విద్యార్థులు ఎవరు కూడా చెడు వ్యసనాలు అయిన గంజాయి డ్రగ్స్ వాడొద్దు జీవీతాలు, ఆరోగ్యం పాడు చేసుకోవద్దని తెలియడం జరిగింది. తదనంతరం మండల మహిళా సమాఖ్య సమావేశంకు హాజరు అయినారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్లు అయిన పాడి గెదేలు, పెరటి కోళ్ళ పెంపకం, నూతన వ్యాపారాలు మొ.వి సెప్టెంబర్ నెల వరకు గ్రౌండింగ్ పూర్తి చేయాలన్నారు. బ్యాంకులు స్త్రీనిధి లోన్లు ఇప్పించి సంఘాల సభ్యులకు ఆదాయాభివృద్ధి కల్పించి అదనపు ఆదాయం కల్పించాలన్నారు. ఆనంతరం మండల సమాఖ్య ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, ఏపిఎం శ్రీనివాస్, ఎంపీ ఓ నర్సింహారావు, ఏపీవో రాంచందర్ నాయక్, అధ్యక్షురాలు మమత, సిసిలు రమేష్,రవి, ఎస్ ఎన్,మథిన్, ఇసి రాజు సెక్రటరీ డాకునాయక్ విఓఏలు రాజు, సంధ్య, సరిత, శారద, అనీఫా , స్వామి, బాబు, శ్రీరాములు, లింగమ్మ పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

మందమర్రి ఆగస్ట్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారిగా విధులు నిర్వహించి, బదిలీపై వెళు న్న కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి రమేష్ ను శనివారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా సింగరేణి అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ ను ఏరియా ఇంచార్జ్ జిఎం రాజేశ్వర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఇంచార్జ్ జిఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఏరియాలో రమేష్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.



## పెండింగ్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

### -తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయుల ఐకాస చైర్మన్, టిఎన్జీవో కేంద్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్

మందమర్రి ఆగస్ట్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయుల ఐకాసా చైర్మన్, టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీష్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లాకు విచ్చేసిన ఆయన జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టిఎన్జీవో భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా ప్రతి నెల 1న జీతాలు చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డిఏ లను వెంటనే ప్రకటించాలని కోరారు. అదే విధంగా సిపిఎస్ ను తొలగించి, పాత పెన్షన్ విధానమైన ఓపిఎస్ ను అమలు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన పిఆర్సి ని ఆమోదయోగ్యమైన శాతంతో వెంటనే ఇవ్వాలని, పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని కోరారు. జిఓ నెంబర్ 317 వలన నష్టపోయిన ఉద్యోగులను, వారి స్థానిక జిల్లాలకు పంపాలన్నారు. సెప్టెంబర్ 1న అన్ని జిల్లా, మండల కేంద్రాలలో ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి, విద్రోహ దినం పాటించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఇటీవల జరిగిన బదిలీలలో మిగిలిపోయిన స్పౌస్, ఇతర ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు తిరుమల రెడ్డి ఇన్నారెడ్డి, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి కిడ్ జి పాఠశాలలో ముందస్తు శ్రీ కృష్ణజన్మాష్టమి

శంకర్‌పల్లి: ఆగస్టు 24: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి కిడ్ జి, రేవతి పాఠశాలలో శనివారం ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను కోలాహలంగా నిర్వహించారు. చిన్నారులు గోపిక, శ్రీకృష్ణుడి వేషధారణలో ఉట్టుకొట్టే పండుగ నిర్వహించారు. ముందస్తు వేడుకల్లో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అశ్విని రెడ్డి, ఉపాధ్యాయులు స్నేహలత సాయికిరణ్ రెడ్డి, మహీనా పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

దేవరకొండ ఆగస్టు 24 వార్త మిర్రర్

లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో శనివారం నాడు ముత్యాలమ్మ వీధిలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర వారు ముత్యాలమ్మ దేవాలయ సెక్రెటరీ నేతాల వెంకటేష్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ దేవాలయంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని దేవాలయ పరిసర ప్రాంతాలు ప్రజలు వారి యొక్క ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా ఉచిత నేత్ర వైద్య శివరాం ద్వారా ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ నిరుపేదలకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవడం ద్వారా వారికి అన్ని రకాల సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ వైద్య శిబిరం ఎంతో దోహదపడుతుందని వారు తెలిపారు. ముఖ్యంగా నిరుపేదలకు ఉచిత నేత్ర వైద్య శిబిరం ద్వారా వారికి అవసరమైన టెస్టులను ఉచితంగా నిర్వహించారు వారికి కావాల్సిన మందు లను అందజేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర మాజీ ప్రెసిడెంట్ గాజుల ఉషారాణి, చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ, ఏంజె ఎఫ్ గాజుల రాజేష్, వైస్ ప్రెసిడెంట్ వనం యాదమ్మ, జెడ్ సి వనం భిక్షమయ్య,డాక్టర్ హరి, శిరం దాసు సుదర్శన్, నేతాల వెంకటేశ్వర్లు వనం జగదీశ్వర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతిలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 24 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీ నుండి 4వ తరగతి వరకు విద్యార్థిని,విద్యార్థులు గోపికమ్మ,శ్రీకృష్ణుని వేషధారణలో ఆకట్టుకున్నారు.ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థినిలు ప్రదర్శించిన కోలాటం ఆటలు,శ్రీకృష్ణుని పాటలపై చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.యశోద వెన్నచిలికే విధానం, చిన్నికృష్ణులు ఉట్టి కొట్టే విధానం ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో వెల్లివిరిసింది.దాదాపు 300 మంది విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక వేషధారణలో పాఠశాలకు వచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్, కరస్పాండెంట్ జయ శ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో కృష్ణాష్టమి సంబరాలు

### -పాఠశాలల్లో కృష్ణాష్టమి సంబరాలు అంబరాన్నంటాయి

దేవరకొండ ఆగస్టు 24 వార్త మిర్రర్ గోవర్ధనగిరిని ఎత్తి గోకులాన్ని కాపాడి మహావిష్ణు అవతారంలో యుగయుగాన ఆయన ఒక్కొక్క అవతారంలో అవతరించిన గొప్ప అవతార మూర్తి శ్రీకృష్ణుడు అని ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్ అన్నారు. శ్రీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ముందస్తు జన్మదిన వేడుకలను శనివారం పాఠశాలలో అత్యంత అద్భుతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గోపిక గోపాలుని వేషాధారణలో చిన్నారులు పాఠశాలలో ముచ్చట గొలిపే విధంగా గోపికలతో గోపాలుడు గోపాలుడుతో గోపికలు సరదా ఆటలతో ఆధ్యాంతం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు అంబరాన్నంటాయి. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కృష్ణుని ప్రత్యేక అలంకరణ ఫోటోషూట్ ద్వారా చిన్నారులను ఫోటో చిత్రీకరిస్తూ తల్లిదండ్రులు సైతం మురిసిపోయారు. కృష్ణుని జననం అనంతరం దేశవ్యాప్తంగా ఉట్లు కొట్టి సంబరాలు నిర్వహిస్తారని తెలిపారు. పాఠశాలలో సైతం చక్కని వేషాధారణతో వచ్చిన చిన్నారులకు సైతం అభినందనలతో ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు అందరికీ రుణమాఫీ చేస్తాం

**ఉమ్మడి జిల్లాలో 2810 కోట్లు మాఫీ**

**కొత్తగా 90 కోట్లు రుణాలు మంజూరు**

**6 కొత్త కేంద్ర సహకార బ్యాంకులు ఏర్పాటు కు ప్రతిపాదనలు**

**విలేకర్ల సమావేశంలో డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



మిర్యాలగూడ, ఆగస్టు:-24 (వార్త మిర్రర్)రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా 2 లక్షల లోపు పంట రుణాలన్నిటిని మాఫీ చేస్తామని ఎవరు అధైర్య పడొద్దని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు శనివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3,37,779 మందికి 2810 కోట్లు రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధిక రుణమాఫీలో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. నల్గొండ జిల్లాలో మొదట విడతలో 84,906 మంది రైతులకు 465 కోట్లు, రెండవ విడతలో 52,334 మంది రైతులకు 512 కోట్లు, మూడవ విడతలో 36,496 మందికి 446 కోట్లు, సూర్యాపేట జిల్లాలో మొదట విడతలో 56,295 మందికి 280 కోట్లు, రెండవ విడతలో 26,376 మందికి 250 కోట్లు, మూడవ విడతలో 17,950 మందికి 306 కోట్లు,యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదట విడతలో 36,483 మందికి 200 కోట్లు, రెండవ విడతలో 17,909 మందికి 176 కోట్లు, మూడవ విడతలో 9995 మందికి 165 కోట్లు మాఫీ అయ్యినట్లు తెలిపారు. డీసీసీబీ పరిధిలో 5289 వేల మంది రైతులకు 499 కోట్లు మాఫీ కావలసి ఉండగా 52,707 మంది రైతులకు 280 కోట్లు మాఫీ అయినట్లు తెలిపారు. కొన్ని సాంకేతిక కారణాల రిత్యా కొంతమందికి రుణమాఫీ కాలేదని వారందరికీ కూడా వెంటనే రుణమాఫీ చేస్తామన్నారు. కొన్ని రైతులకు ఆధార్ కార్డు రేషన్ కార్డులు తప్పులు ఉండడం వల్ల రుణమాఫీ కాలేదని వాటిని సరిచేసి రుణమాఫీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు 10 సంవత్సరాల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం 19,000 కోట్లకు 7000 కోట్లు మాత్రమే మాఫీ చేసిందని ఆ మాఫీ కేవలం వడ్డీకే సరిపోయిందని విమర్శించారు ఎన్నికల ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన 7, 8 నెలలలోనే రెండు లక్షల లోపు రుణమాఫీ చేసి చిత్తశుద్ధిను నిరూపించుకున్నామన్నారు. కేంద్ర సహకార బ్యాంకుల ద్వారా గతంలో లక్ష రూపాయల వరకు రుణాలు ఇచ్చారని దానిని లక్షన్నర వరకు పెంచామని తెలిపారు ఈ సీజన్లో 90 కోట్లు రుణాలు అందించేందుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొత్తగా 11 కేంద్ర సహకార బ్యాంకు ఏర్పాటు చేసినందుకు ప్రతిపాదనలు పంపమని అందులో దామరచర్ల సంస్థ నారాయణపురం ఆత్మకూరు ఎం, తిప్పర్తి, గరిడేపల్లి లలో మంజూరు లభించినట్లు, మిర్యాలగూడ అర్బన్, చిలుకూరు, నాంపల్లి, చింతపల్లి, ఆత్మకూరు ఎస్ మండలాల్లో బ్యాంకులో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలలో ఉన్నాయని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పొదిలా శ్రీనివాస్, తమ్ముడబోయిన అర్జున్, చలపతి రావు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మైనార్టీ సెల మండల అధ్యక్షులు ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు నూతన దరఖాస్తుల స్వీకరణ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 24 జగిత్యాల పట్టణం (నూకపల్లి) శివారులో నిర్మించిన మిగిలిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు మీ సేవ ద్వారా నూతన దరఖాస్తుల స్వీకరణ రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా జగిత్యాల మున్సిపల్ పరిధిలో 4500 డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేసుకొని పూర్తి చేయబడినవి. గత సంవత్సరం మీసేవ ద్వారా దరఖాస్తులు స్వీకరించి వెరిఫై చేయించి అర్హులైన 80% గృహములు లబ్ధిదారులకు కేటాయించడం జరిగినది. మిగిలిన 20% గృహములు మీ సేవ ద్వారా 27.08.2024 నుండి 09. 09. 2024 వరకు దరఖాస్తు చేసుకొనుటకు అనుమతి ఇవ్వడం జరిగినది. కావున గతంలో అప్లై చేసుకుని అర్హులు కానీ అనర్హుల అప్లికేషన్లు స్వీకరించబడవు. గతంలో దరఖాస్తు చేయని వారు మహిళ లబ్దిదారులు మాత్రమే పై తేదీలలో దరఖాస్తు చేసుకొనుటకు వీలుబడును రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు జగిత్యాల పట్టణమునకు ఉండి కిరాయి ఇంటిలో, గుడిసెలో నివసించేవారు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు. గతంలో ఇందిరమ్మ గృహంలో నిర్మించినవి అట్టి గృహములలో 2 బిహెచ్ కె లు నిర్మాణములో పోయినవారు అప్లై చేసుకోగలరు. అప్లై చేసుకున్న లబ్ధిదారులు ఈ క్రింది విధంగా తెలిపిన డాక్యుమెంట్ జిరాక్స్ కాపీలు మీ సేవ కేంద్రంలో జత చేయవలెను.1. డబల్ బెడ్ రూమ్ కొరకు అప్లికేషన్ ఫామ్ పూర్తి చేసినది2. రేషన్ కార్డు (జగిత్యాలకు చెందినది) జిరాక్స్ కాపీ 3. ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ (ఆరిజ్దారురాలుది) 4. ఆధార్ కార్డు (రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుల జిరాక్స్ కాపీలు)5. ఆధాయ సర్టిఫికెట్ ( జిరాక్స్ కాపీ ఆర్జిదారురాలు )6. ఓటర్ కార్డు (అప్లై చేసిన ఆర్జిదారురాలు జిరాక్స్ కాపీ )7. బ్యాంకు ఖాతా పాస్ బుక్ (జిరాక్స్ కాపీ అప్లై చేసిన ఆర్జిదారురాలు)8. ఆర్జిదారురాలు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అప్లికేషన్ కు జత చేయాలి 9. వికలాంగులు అయినచో (సదరం క్యాంపు ద్వారా స్వీకరించబడిన వికలాంగుల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ జత చేయవలెను10. కుటుంబ మహిళల చనిపోయిన యెడల డెత్ సర్టిఫికెట్ తో కుటుంబ సభ్యుల సర్టిఫికెట్ తహాశీల్దార్ నుండి తీసుకుని భర్త అప్లై చేసుకోవాలి పైన తెలిపిన ఒక్క డాక్యుమెంట్ జిరాక్స్ లేకున్నా మీసేవలో అప్లికేషన్ తీసుకోబడదు. ఒకవేళ ఎవరైనా మీ సేవ ద్వారా వారు డాక్యుమెంట్ లేకుండా తీసుకున్నచో వారిపై చర్యలు గైకొనబడును. మహిళ పేరు పైననే అప్లికేషన్ తీసుకొనవలెను.తేదీ 27.08.2024 నుండి 09.09.2024 వరకు మాత్రమే మీసేవ ద్వారా స్వీకరించబడును. ఆ తర్వాత స్వీకరించబడవు. ప్రజావాణిలో అలాగే జిల్లాలో వివిధ అధికారులకు, ప్రజాప్రతినిధులకు అందించిన దరఖాస్తులు పరిధిలోకి తీసుకోబడవు. మీసేవ ద్వారా అప్లై చేసిన దరఖాస్తులు మీసేవ నిర్వాహకులు వారి వద్దన జాగ్రత్తపరిచి తేదీ 10.09.2024 రోజున జగిత్యాల తాసిల్దార్ కార్యాలయంలో అందజేసి రశీదు తీసుకోగలరు. ఆర్జిదారులు ఎవరు కూడా తహాశీల్దార్,ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కార్యాలయమునకు వెళ్లవలసిన అవసరం లేదు. వచ్చిన ఆర్జీలన్నియు తహాశీల్దార్ వార్డుల ద్వారా విభజించిన తర్వాత జిల్లా అధికారుల బృందంతో దరఖాస్తులు పరిశీలించి వార్డు సభల అనంతరం అర్హుల జాబితా రూపొందిస్తారు. అటు పిదప లాటరీ పద్ధతిలో గృహములు అల్లాట్ చేయబడును. డబల్ బెడ్ రూమ్ నూకపల్లి కాలనీలో మిగిలిన మౌలిక వసతులు (నీటి వసతీ, కరెంటు వసతి, డ్రైనేజ్ సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం) 2 నెలలో పూర్తి చేయుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. లబ్ధిదారులు ఎంపిక కూడా 2 మాసములో పూర్తి చేయుటకు ఆర్డిఓ, తహాశీల్దార్ జగిత్యాల గార్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఏ ఒక్క ఆర్జిదారు మధ్యవర్తులకు ఆశ్రయించకూడదు. ఎవరైనా ఆర్జిదారులు పరిశీలన చేయునప్పుడు అధికారులను ఇంకా ఎవరైనా మధ్యవర్తులను ఆశ్రయించినట్లు, తప్పు చేసినట్టు తెలిసిన ఎడల ఆర్జిదారులు, అధికారులను ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని కలెక్టర్ సత్యప్రసాద్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

# వినియోగదారుల రక్షణచట్టంతో వైద్యుల నిర్లక్ష్యంపై అపోలో ఆసుపత్రి పై చర్యలు

**-ఆశ్ర వ్యవస్థాపకులు,సుప్రీంకోర్టు న్యాయవాది హబీబ్ సుల్తాన్ అలీ పలు వివరాలు వెల్లడి**



విశాఖపట్నం వార్త మిర్రర్ వినియోగదారుల రక్షణ చట్టంతో అపోలో ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంపై కోర్టులోఒక వినియోగ దారుడు గొప్ప విజయం సాధించారని, నష్టపరిహారంగా 21.60 లక్షల రూపాయల నష్ట పరిహారం పొందడం జరిగిందని సుప్రీంకోర్టు న్యాయవాది, అడ్వకెట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (ఆశ్రా) వ్యవస్థాపకుడు, హబీబ్ సుల్తాన్ అలీ తెలియజేశారు. శనివారం డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూవైద్య రంగం నిర్లక్ష్యం మీద ఒక వినియోగ దారుడు సాధించిన గొప్ప విజయంగా అభివర్ణించారు. ఒక మహిళ 2011 లో కడుపు నొప్పి కారణంగా అపోలో ఆస్పత్రిలో రోగి చేరారు.గాల్ బ్లాడర్ తొలగించే ఆపరేషన్ చేసినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపారు. అదే ఆసుపత్రి 2020 లో శరీరంలో గాల్ బ్లాడర్ వుందని, అందులో రాళ్ళు వున్నాయని రిపోర్ట్ ఇవ్వడం గమనార్హ మన్నారు. మహిళకు జరిగిన అన్యాయంపై వినియోగదారుల కోర్టు కేసు ఫైల్ చేసి 21.60 లక్షల రూపాయలు నష్ట పరిహారం సాధించినట్లు తెలిపారు. డాక్టర్లు దేవుళ్ళని భావించే రోగులకు న్యాయం చేయాలని కోరారు.లాజరస్ ఆస్పత్రిలో కూడా వైద్య నిర్లక్షం వల్ల ఒక రోగి 29 లక్షల నష్ట పరిహారం సాధించమని గుర్తు చేశారు. పలు కేసులు పెండింగ్ ఉన్నాయన్నారు.ఆశ్ర సంస్థ దేశంలోనే అతి పెద్ద వినియోగదారుల పరిరక్షణ సంస్థ అన్నారు. వినియోగదారులకు న్యాయం 2002 లో డిల్లీ లో ప్రారంభ అయ్యిందన్నారు. 2,500 అవగాహన శిబిరాలు, బీమా కేసులు, సేవా లోపం అంశాల మీద 275 కేసులు వేశామన్నారు. ఇటీవలి కాలంలో వైద్య నిర్లక్ష్యం మీద ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. సాధారణ కాన్పులకు అవకాశం ఉన్న ప్రైవేటు ఆస్పత్రుల్లో గర్భిణీలకు సీజేరియన్ ఆపరేషన్లు కూడా ఎక్కువ జరుగుతున్నాయని, ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ అధికారులుకార్పొరేట్ ఆస్పత్రుల్లో తనిఖీలు చేయాలని కోరారు. 2023 లో కేసు వేశాం రిపోర్ట్ ల కోసం రూ. 5,250 ఫీజు చెల్లించారన్నారు. డబ్బులే ప్రధానంగా ఆస్పత్రుల్లో యాజమాన్యం వ్యవహరిస్తుందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 70 ఏళ్ల వయసు ప్రాతిపదికన నష్ట పరిహారం ఇస్తారన్నారు. ఆస్పత్రుల్లో నష్ట పోయిన బాధితులకు న్యాయం కోసం సంప్రదించాలని కోరారు. దొండపర్తి రాజమండ్రి సారీ మందిర్ భవనంలో ఆశ్ర కార్యాలయం వుందని తెలిపారు. ఆస్పత్రుల్లో తూనిక యంత్రాలు తూనికలు కొలతలు శాఖ సీళ్ళు లేకుండా బరువులు కొలవడం దారుణమన్నారు. మందుల చీటీలో కూడా వైద్యులు రోగులకు వివరాలు ఇవ్వాలని కోరారు. వైద్య నిర్లక్ష్యం మీద చట్ట ప్రకారం కేసులు వేయొచ్చునని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో ఆశ్ర ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయ వాది తోట శత్రుఘ్నుడు, ఆశ్రా సభ్యులు మహ్మద్ ఇక్బాల్, జీ.కిషోర్ కుమార్, ఎం.డి.నజ్జీమ్, జీ శ్యామలా దేవి, పీ.హైమా, ఈ. సత్యనారాయణ మూర్తి , పాల్గొన్నారు.

# శవ రాజకీయాలు చేస్తున్నది కూటమే

**- ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ**



విశాఖపట్నం వార్త మిర్రర్ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మీడియా సమావేశం లాసెన్స్ బే కాలనీ, కామత్ రెస్టారెంట్ ప్రక్కనగల బొత్స సత్యనారాయణ (శాసనమండలి ప్రతిపక్ష నాయకులు) క్యాంప్ కార్యాలయం లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఫార్మా సిటీ కంపనీ దుర్ఘటనలో 17 మంది చనిపోగా, 38 మందికి గాయాలు అయ్యాయి అన్నారు. ఇది చాలా బాధాకరం అన్నారు. వైసిపి అధ్యక్షుడు, మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి బాధితులకు పరామర్శ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి, వెళ్ళారు అన్నారు. ఆయన ఆదేశాలు మేరకే మృతుల కుటుంబాలకు రు.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించాము అని చెప్పారు. గాయ పడిన వారికి రూ లక్ష వంతున సాయం చేస్తాం అన్నారు. పరిశ్రమలకు వ్యతిరేకం కాదు అని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ హయంలోనే ఫార్మా సిటీ వచ్చింది అని గుర్తు చేశారు. తరువాతి ప్రభుత్వాలు ఫార్మా సిటీ ప్రమాదాల నివారణ మీద దృష్టి సారించాలి అని కోరారు. ఘటన జరిగిన రోజు రాత్రి కూటమి నేతలు, మంత్రి, ఎమ్మెల్యేలు రాక పోవడం అన్యాయం అన్నారు. బాధిత కుటుంబీకులు టీవీలో వార్తలు చూసి వచ్చాం అని సాక్షాత్తు సిఎం చంద్ర బాబు నాయుడు వద్ద చెప్పారు అన్నారు. ఎల్ జి పాలీమర్స్ ఘటన రోజూ వై సి పి శ్రేణులు చేరుకున్నాం అన్నారు. అది మానవత్వం, బాధ్యత అన్నారు. ఇటువంటి ఘటనలు మళ్ళీ జరగకుండా చూడాల్సింది పోయి, రాజకీయం చేయడం అవివేకం అన్నారు. వైసిపి డిమాండ్ తరువాతనే ప్రభుత్వం కోటి పరిహారం ప్రకటించారు అని పేర్కొన్నారు. ఘటన రోజే మాజీ ఎమ్మెల్యే కన్న బాబు బాధితులను పరామర్శించారు అన్నారు. జిల్లా యంత్రాంగం ద్వారా కాల్ సెంటర్, హెల్ప్ డెస్క్ ఏర్పాటు ఏది అని ప్రశ్నించారు. ప్రభుత్వం రెండు రకాలుగా స్పందించడంతో బాధితులకు అప నమ్మకం కలుగుతుంది అన్నారు. హత్యా రాజకీయాలు ఆపండి అని హితవు పలికారు. వైసిపి ప్రభుత్వం హయాంలో సేఫ్టీ ఆడిట్ కోసం 2021 లోనే ఆదేశాలు ఇచ్చాం అన్నారు. ఫ్యాక్టరీల శాఖ అధికారులు తనిఖీలు చెయ్యాల్సిందే అని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ నాయకులు కన్న బాబు, గుడి వాడ అమర్నాథ్, కరణం ధర్మ శ్రీ, రవి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ యువ నాయకులు బిట్కూరి బిక్షపతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ బిఆర్ఎస్ యువ నాయకులు బిట్కూరి బిక్షపతి పుట్టినరోజు సందర్భంగా తనని మర్యాదపూర్వకంగా కలిసి. జన్మదిన అభినందనలు తెలిపారు డా, ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ప్రాంతానికి సమాజానికి సేవ చేస్తూ, నమ్ముకున్న ప్రజలకు సేవ చేస్తూ మనం పనిచేసే పార్టీని బలోపేతం చేస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలిపారు, జిల్లా బిఆర్ఎస్ నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో ఎస్.కె హైమత్ పాల్గొన్నారు





## పెద్ద మునిగల్ లో గంగా హారతి లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

నేరేడుగొమ్ము ఆగష్టు 24 వార్త మిర్రర్ నేరేడుగొమ్ము మండలంలోని పెద్ద మునిగల్ గ్రామంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ సహిత అంకాలమ్మ జాతర మరియు గంగా హారతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,శ్రీ లక్ష్మీ చెన్నకేశవ సహిత అంకాలమ్మ జాతర మరియు గంగా హారతి కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని,వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ లినేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు ఆ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ ప్రాంత ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు లొకసాని కృష్ణయ్య,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, మాజీ జడ్పీటీసీ బాలు నాయక్, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, నాయిని మాధవ రెడ్డి,%భూాజం% చైర్మన్ శ్రీశైలం యాదవ్,మాజి ఎంపీపీ గోవింద్,యువజన విభాగ నాయకులు హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ బుచ్చి లచ్చీరాం నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## టీ స్టాల్ లో మద్యం పట్టివేత

మిర్యాలగూడ, ఆగస్టు 24:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం గణేశ్ నగర్-వెంకటాద్రిపాలెంలోని లారీ అసోసియేషన్ పక్కన రాము టీ స్టాల్ వద్దకు ఈ నెల 24 రాత్రి 12 గంటలకు వెళ్లి తనిఖీ చేయగా టీ స్టాల్ లో 8 కింగ్ ఫిషర్ హార్డ్ బీర్లు 650 ఎఎల్, 69 కింగ్ ఫిషర్ లైట్ బీర్లు 650 ఎంఎల్ 6, బడ్ వైజర్ బీర్లు 650 ఎంఎల్ 8, హేవార్డ్స్-5000 బీర్లు, 650 ఎంఎల్ బీర్లు కలిగి ఉండి అన్నీ బీర్లు బస్తాలో నింపబడి ఖాళీ బస్తాల కింద దాచిపెట్టి ఉన్నాయన్నారు. ఎస్ఐ ఇద్దరు వ్యక్తుల సమక్షములో నేరస్తుని ఒప్పుకోలు, స్వాదిన పంచనామా నిర్వహించి వాటిని స్వాదిన పరుచుకొని కేసు నమోదు చేశారు. నిందితుడు రమావత్ అశోక్ అరెస్టు చేసినట్టు తెలిపారు

## ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 24 రీజినల్ రింగ్ రోడ్డులో ప్లాట్లు,భూములు కోల్పోతున్న భూనిర్వాసితుల ఆధ్వర్యంలో చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం ముందు శనివారం రోజున ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రరెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు పాల్గొని మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల పరిధిలో అనేక మంది పేదలు,రైతులు భూములు,ఇళ్లు కోల్పోతున్నారని ప్రభుత్వం రింగ్ రోడ్డుకు 40 కిలోమీటర్ల దూరం నుండి ట్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ కావాల్సి ఉండగా,చౌటుప్పల్ లో మాత్రం 28 కిలోమీటర్ల లోపలనే అంతేకాకుండా మున్సిపల్ పరిధిలోనే ట్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ చేశారు.దినివల్ల భవిష్యత్తులో చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికి అది అవరోధంగా మారుతుంది అన్నారు.తక్షణం రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలు వెంటనే చర్య తీసుకుని ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మార్చాలని అన్నారు. భూములు,ప్లాట్లు,ఇళ్లు కోల్పోతున్నబాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, భూమి పోతున్న రైతులకు భూములు కేటాయించి, భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. తదనంతరం చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ అధికారికి వినతి పత్రం అందజేశారు. తర్వాత భూనిర్వాసితులందరూ ప్రదర్శనగా వెళ్లి చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో జాతీయ రహదారిపై బైఠాయించారు.ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు బందారు నరసింహ,రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బూర్గ కృష్ణారెడ్డి,ఆకుల ధర్మయ్య,చీరిక సంజీవరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,భూ నిర్వాసితులు కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, బొరతరాజు సత్యం, గుజ్జుల సురేందర్ రెడ్డి, మంచికంటి భాస్కర్, పుష్పాగుల రమేష్, సందగల్ల మల్లేష్,జాల వెంకటేశం,జాలా జంగయ్య,శ్రీశైలం, అంజయ్య, యాదయ్య,మైసయ్య నరసింహ ,శ్రీకాంత్,జాల బుచ్చమ్మ,పార్వతమ్మ, జయమ్మ,లక్ష్మమ్మ, భార్గవి,గుండెబోయిన సత్య నారాయణ, గాలయ్య,రంగయ్య,వేణు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ట్రినిటీ విద్యాసంస్థలలో కృష్ణాష్టమి వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 24 శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థలలో ప్రీ ప్రైమరీ బాలికలు 552 మంది గోపికలుగా,631 మంది బాలూరు కృష్ణుని వేషాధారణలో పాల్గొని ఉట్టి కొట్టి,పిల్లనగ్రోవి వాయించి శ్రీకృష్ణుని బాల్య చరిత్రను విద్యార్థినీ విద్యార్థులు కళ్లకు కట్టినట్టు ప్రదర్శించే ఆటపాటలతో అలరించారు. తనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ. కృష్ణుడు గురువులకు,జగత్తుకు అందరికీ గురువు అని అందుకే "కృష్ణం వందే జగద్గురు" అంటారని అన్నారు.గురువు కావాలంటే పరిజ్ఞానం,సంస్కారం ఉండాలని జగతికే గురువైన కృష్ణుని వద్ద నుంచి జ్ఞానాన్ని మనం పొందాలని వారు బోధించిన భగవద్గీత ఉత్తమమైన గ్రంథం గా వెలుగుతుందని, భగవద్గీత లోని జ్ఞానాన్ని సంస్కారాన్ని విద్యార్థులందరూ పొందాలని కోరుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు స్ఫూర్తిని పొంది జ్ఞాన విజ్ఞానాలను పొందాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నానన్నారు. ఈ కార్యక్రమాన్ని ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవిబి కృష్ణారావు జ్యోతి



ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## 108 వాహనంలో పురుడు పోసిన సిబ్బంది

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి ఆగస్టు24: జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని రాగోజిపేట గ్రామానికి చెందిన కళ్లెం సుమలత (30) భర్త పేరు గంగ స్వామి ఈమె కు శనివారం రాత్రి 7 గంటల సమయంలో పురిడి నొప్పులతో రావడంతో గ్రామ ఆశ వర్కర్ రజిత గ్రామ తాజా మాజీ సర్పంచ్ బాలసాని లహరిక - మారుతి కి విషయము చెప్పగా బాలసాని మారుతి 108కు సమాచారం ఇవ్వగా 108 వచ్చి ఈమెను హాస్పిటల్కు తరలించే సమయంలో మార్గమధ్యములోని పురిటి నొప్పులు రావడంతో అంబులెన్స్ లోనే నార్మల్ డెలివరీ నార్మల్ డెలివరీ చేయగా మగ శిశువుకు జన్మనిచ్చింది. తల్లి, శిశువులు ఇద్దరు క్షేమంగా ఉన్నారు. వీరిని చికిత్స నిమిత్తం జగిత్యాలోని మాతా శిశు హాస్పిటల్ కు తరలించారు. ఈ భారీ వర్షం లో 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి తెప్పించి నారా నార్మల్ డెలివరీ చేయించిన గ్రామం తాజా మాజీ సర్పంచ్ బాలసాని లహరిక- మారుతి, ఆశా వర్కర్ రజిత, 108 అంబులెన్స్ పైలట్ ఆంజనేయులు,108 అంబులెన్స్ ఈఎంటి ఎండి ఇమామ్ కు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



## అదిరిపోయే లుక్‌తో నయా కారు రిలీజ్ చేసిన హ్యూందాయ్.. బుకింగ్స్ ఓపెన్

హ్యూందాయ్ కంపెనీ కార్లకు మన దేశంలో మంచి డిమాండ్ ఉంది. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా లేటెస్ట్ టెక్నాలజీ, ఫీచర్లతో ఈ కంపెనీ దూసుకుపోతోంది. హ్యూందాయ్ నుంచి విడుదలయ్యే కొత్త కార్ల విడుదల కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. ఈ నేపథ్యంలో తమ ఖాతాదారులకు కంపెనీ శుభవార్త చెప్పింది. అదిరిపోయే లుక్‌తో నయా కారు రిలీజ్ చేసిన హ్యూందాయ్.. బుకింగ్స్ ఓపెన్హ్యూందాయ్ కంపెనీ కార్లకు మన దేశంలో మంచి డిమాండ్ ఉంది. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా లేటెస్ట్ టెక్నాలజీ, ఫీచర్లతో ఈ కంపెనీ దూసుకుపోతోంది. హ్యూందాయ్ నుంచి విడుదలయ్యే కొత్త కార్ల విడుదల కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. ఈ నేపథ్యంలో తమ ఖాతాదారులకు కంపెనీ శుభవార్త చెప్పింది. కొత్త హ్యూందాయ్ అల్కాజార్ బుక్కింగ్ లను ప్రారంభించింది. ఆ కారు ఫీచర్లు, ఇతర వివరాలను తెలుసుకుందాం. హ్యూందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్ ఎంఐఎల్ సరికొత్త హ్యూందాయ్ అల్కాజర్ కోసం బుకింగ్‌లను ప్రారంభించింది. దేశంలోని కంపెనీకి చెందిన అధికారిక డీలర్‌షిప్‌లలో రూ.25 వేలు టోకెన్ మొత్తం చెల్లించి కారును బుక్ చేసుకోవచ్చు. కొత్తగా విడుదల చేస్తున్న అల్కాజర్ ఎస్ యూవీ అధికారిక చిత్రాలను కూడా వినియోగదారుల కోసం విడుదల చేసింది. ఈ చిత్రాలను పరిశీలిస్తే డిజైన్ పరంగా కొత్తగా చేసిన మార్పులను గమనించవచ్చు. బోల్డ్ ఫ్రంట్ బంపర్, హుడ్ డిజైన్, స్కిడ్ ప్లేట్ , డార్క్ క్రోమ్ గ్రిల్ ఏర్పాటు చేశారు. హెచ్ ఆకారపు ఎల్ ఈడీ డీఆర్ఎల్ లు, క్వాడ్ బీమ్ ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్‌లతో కొత్త లుక్ తీసుకువచ్చారు. 18 అంగుళాల డైమండ్ కట్ అల్లాయ్ వీల్స్, బ్లాక్ క్లాడింగ్, బ్రిడ్జ్ టైప్ రూఫ్ రెయిల్ తో పాటు వెనుక డిజైన్ ఆకట్టుకుంటోంది. సిగ్నేచర్ కనెక్ట్ చేయబడిన ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్స్, కొత్త టెయిల్‌గేట్, ఇంటిగ్రేటెడ్ స్టాప్ ల్యాంప్‌తో కూడిన స్పాయిలర్, రీ డిజైన్ చేయబడిన బంపర్, స్కిడ్ ప్లేట్ వంటి వాటితో కొత్త కారుకు మరింత అందం వచ్చింది.అల్కాజర్ కారులోని క్యాబిన్ లో అప్ డేట్ ఫీచర్లను చేశారు. సుమారు 70కి పైగా కార్ ఫీచర్లు, 6, 7 సీట్ల ఎంపికతో అందుబాటులోకి తీసుకువస్తున్నారు. భద్రతా పరంగా అధిక ప్రాధాన్యం ఇచ్చారు. దాదాపు 40 స్టాండర్డ్ ఫీచర్లు, అధునాతన డ్రైవర్-అసిస్టెన్స్ సిస్టమ్స్ (అడాస్) తదితర ప్రత్యేకతలు ఉన్నాయి.




## 1930 హెల్ప్‌లైన్ నంబర్‌ను మీ మొబైల్‌లో సేవ్ చేసుకున్నారా? దీని ఉపయోగం ఏంటి?

భారతదేశం డిజిటల్ యుగం వైపు వేగంగా దూసుకుపోతోంది. ఈ రోజుల్లో చాలా ఉద్యోగాలు ఇంటి నుండి చేసే విధంగా అందుబాటులో ఉన్నాయి. బ్యాంకుకు సంబంధించిన అనేక పనులు, బుకింగ్స్ కూడా ఇప్పుడు ఇంటి నుంచే చేస్తున్నారు. డిజిటల్ ఇండియా ప్రచారం బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ఆన్‌లైన్‌లో డబ్బు బదిలీ చేయడం లేదా కొత్త ఖాతా..భారతదేశం డిజిటల్ యుగం వైపు వేగంగా దూసుకుపోతోంది. ఈ రోజుల్లో చాలా ఉద్యోగాలు ఇంటి నుండి చేసే విధంగా అందుబాటులో ఉన్నాయి. బ్యాంకుకు సంబంధించిన అనేక పనులు, బుకింగ్స్ కూడా ఇప్పుడు ఇంటి నుంచే చేస్తున్నారు. డిజిటల్ ఇండియా ప్రచారం బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ఆన్‌లైన్‌లో డబ్బు బదిలీ చేయడం లేదా కొత్త ఖాతా తెరవడం, బ్యాంకుకు సంబంధించిన అనేక పనులు ఇప్పుడు వేగంగా పూర్తవుతున్నాయి. దీని కోసం బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఈ సాంకేతికతకు కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి.డిజిటల్ మోసాల ప్రభావం..డిజిటల్ ఇండియాగా దూసుకుపోతున్న భారత్‌లో ఆన్‌లైన్ మోసాలు, ఇతర మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. సైబర్ స్కామర్లు కస్టమర్లను స్కామ్ చేయడానికి ఉపాయాలు ఉపయోగిస్తు న్నారు. సామాన్య ప్రజలను మోసం చేసేందుకు ఉచ్చు బిగిస్తున్నారు. వారు కష్టపడి సంపాదించిన డబ్బు కొన్ని నిమిషాల్లోనే అవిరైపోతుంది. సైబర్ మోసం సామాన్యులకే కాదు ప్రభుత్వానికి కూడా పెద్ద తలనొప్పిగా మారింది. ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ మీ బ్యాంకు వరకు అందరూ అవగాహన కల్పిస్తున్నారు.ఇవి కూడా చదవండిసైబర్ మోసాల సంఘటనలను పరిశీలిస్తే, చిన్న పట్టణాలు, గ్రామాల ప్రజలు మాత్రమే కాకుండా పెద్ద పెద్ద అధికారులు, బడా నాయకులు, పరిపాలన అధికారులు, పోలీసులు కూడా ఈ చిక్కుల్లో కూరుకుపోయినట్లు కనిపిస్తుంది. వారిని మోసగించే ప్లాన్ కొంచెం భిన్నంగా ఉంటుంది. ఈ స్కామర్ల గురించి ప్రజలను హెచ్చరించడానికి, వారిని వెంటనే ట్రాక్ చేయడానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ హెల్ప్‌లైన్ నంబర్‌ను అందించింది. సైబర్ నేరాల విషయంలో ప్రజలు 1930కి డయల్ చేయవచ్చని కేంద్ర మంత్రిత్వ శాఖ తెలిపింది. లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయవచ్చు. వెంటనే మొబైల్‌లో నంబర్‌ను సేవ్ చేసుకోండిపెరుగుతున్న ఆన్‌లైన్ కేసుల దృష్ట్యా సహాయం పొందేందుకు 1930 ఈ నంబర్‌ను కేటాయించారు. ఈ నంబర్‌ని మీ మొబైల్‌లో సేవ్ చేసుకోండి. మీకు అవసరమైనప్పుడు ఆ నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. ఏదైనా మోసం జరిగినప్పుడు ఈ నంబర్‌కు ఫిర్యాదు చేసి సహాయం పొందవచ్చు.



## బాబోయ్.. ఇది బాహుబలి రైల్వే స్టేషన్ అనాల్సిందే..! ఇక్కడి ప్లాట్‌ఫాంల సంఖ్య తెలిస్తే నోరెళ్లబెడతారు..ఎక్కడంటే.

నేడు ఈ రైల్వే స్టేషన్‌లో అన్ని భద్రతప్రమాణాలు, ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ రైల్వే స్టేషన్‌లో మ్యూజియం కూడా ఉంది. ఈ రైల్వే స్టేషన్‌కు గ్రీన్ రైల్వే స్టేషన్ అనే ట్యాగ్ వచ్చింది. 100 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ రైల్వే స్టేషన్‌ని చూసేందుకు సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు ఇక్కడకు వస్తుంటారు.ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వ్యవస్థ కలిగి ఉన్న దేశాల్లో మనదేశం కూడా ఒకటి. 66,687 కిలోమీటర్ల విస్తరణంతో ప్రపంచంలో నాలుగో స్థానంలో నిలిచింది ఇండియన్ రైల్వే. మనదేశంలో రైల్వే ప్రయాణం చాలా చౌక. అందుకే రోజూ లక్షలాది మంది ప్రయాణికులు రైళ్లలో తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మెరుగైన సదుపాయాలను అందిస్తోంది.





## బ్లాక్ లో మెరిసి పోతున్న చిన్నారి పెళ్లి కూతురు

హిందీ సీరియల్స్ ద్వారా బాల నటిగా ప్రేక్షకులకు పరిచయం అయిన అవికా గోర్ ప్రస్తుతం హీరోయిన్ గా సినిమాలు చేస్తూ వస్తోంది. హిందీ సీరియల్స్ ను తెలుగు లో డబ్ చేయడం ద్వారా అవికా గోర్ చాలా సంవత్సరాలుగా తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలు. ముఖ్యంగా బాలిక వధు సీరియల్ ను చిన్నారి పెళ్లి కూతురు గా తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడం జరిగింది. ఆ సీరియల్ ద్వారానే అవికా గోర్ తెలుగు ప్రేక్షకులకు దగ్గర అయ్యింది. ఆ క్రేజ్ కారణంగానే ఉయ్యాల జంపాల సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్ గా పరిచయం అయ్యింది. మొదటి సినిమాతోనే హీరోయిన్ గా మంచి గుర్తింపు దక్కించుకోవడం ద్వారా అవికా గోర్ కి వరుసగా ఆఫర్లు వచ్చాయి. అయితే అవికా కొన్ని తప్పుడు ఎంపికల వల్ల నష్ట పోయింది. వరుసగా హిట్స్ పడుతున్న సమయంలో అనూహ్యంగా ఈమె తీసుకున్న నిర్ణయం విమర్శల పాలు అయ్యింది. ముఖ్యంగా హీరోయిన్ గా కొన్ని సినిమాలు చేయకుంటే బాగుండు అని తాను కూడా స్వయంగా అనుకుని ఉంటుంది. ఆ సినిమాల వల్ల ఆఫర్లు తగ్గి పోయాయి అనే వారు కూడా లేక పోలేదు. అందుకే ఇప్పుడు ఆచి తూచి సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. కెరీర్ ఆరంభంలో కాస్త బొద్దుగా, బరువు ఎక్కువగా కనిపించిన అవికా గోర్ ఈ మధ్య కాలంలో మాత్రం చాలా సన్నగా నాజూకుగా కనిపిస్తుంది. ముఖ్యంగా ఇటీవల ఈమె కొత్త లుక్ చూసి చాలా మంది సర్‌ప్రైజ్ అవుతున్నారు. సన్నబడ్డ తర్వాత మరింత అందంగా అవికా కనిపిస్తోందని నెటిజన్స్ తో పాటు మీడియా సర్కిల్స్ లోనూ ప్రచారం జరుగుతోంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం అయినప్పటికీ దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదు, రావాల్సిన ఆఫర్లు రావడం లేదు అంటూ కొందరు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## మోస్ట్ పాపులర్ నటుడిగా ప్రభాస్

### మీడియా సంస్థ ఆర్మాక్స్ వెల్లడి


ప్రస్తుతం ప్రభాస్ పేరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ స్టార్ హీరో మరో ఘనత దక్కించుకున్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ విడుదల చేసిన మోస్ట్ పాపులర్ హీరోల జాబితాలో మరోసారి టాప్‌లో నిలిచారు. తాజాగా ఆర్మాక్స్ జులై నెలకు సంబంధించి దేశవ్యాప్తంగా మోస్ట్ పాపులర్ స్టార్‌ల జాబితాను విడుదల చేసింది. ఇందులో ప్రభాస్ అగ్రస్థానంలో నిలిచారు. మే, జూన్ నెలల్లో టాప్ వన్‌లో ఉన్న ప్రభాస్.. జులైలోనూ అదే స్థానంలో ఉన్నారు. కల్కి విడుదల నేపథ్యంలో గత రెండు నెలలుగా ప్రభాస్ పేరు ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చిన సందర్భంగా పలు వీడియోలు ఎక్స్‌లో సందడిగా మారాయి. ఈ నేపథ్యంలో మూడోసారి కూడా ప్రభాస్ టాప్ వన్‌లోనే ఉన్నారు. ఆర్మాక్స్ జులై జాబితాలో విజయ్ రెండులో, షారుక్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నారు. ప్రభాస్ -నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన 'కల్కి' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారమవుతోంది.

## ఈషా రెబ్బ.. సెల్ఫీలో కిర్రాక్ లుక్

తెలుగు సినిమా ఇండస్ట్రీలో తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ఈషా రెబ్బ. ఈ బ్యూటీ ప్రస్తుతం తన కెరీర్ లో కొత్త అవకాశాల కోసం ఎదురు చూస్తోంది. వరంగల్ లో పుట్టి పెరిగిన ఈషా 2012లో "లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్" చిత్రంతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత చిన్న పాత్రలతో కొనసాగుతూ, తన ప్రతిభను మెరుగుపరుచుకుంటూ, పెద్ద సినిమాల్లో కీలక పాత్రల్లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈషా చేసిన పాత్రలు ఆమెకు మంచి గుర్తింపు తెచ్చాయి. "అంతకుముందు ఆ తర్వాత" సినిమాతో హీరోయిన్ గా తొలి విజయాన్ని అందించింది. ఈ సినిమా తర్వాత చేసిన "బందిపోటు," "దర్శకుడు," "బ్రాండ్ బాబు" వంటి చిత్రాలు ఆమెకు నటిగా మరింత బలమైన స్థానం తీసుకువచ్చాయి. ఎన్టీఆర్ నటించిన "అరవింద సమేత" సినిమాలో ప్రత్యేక పాత్రలో కనిపించి తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది.

ఈషా రెబ్బ కేవలం గ్లామర్ పాత్రలతోనే కాకుండా, కథనంలో బలమైన పాత్రలు చేస్తూ, తనను తాను వివిధ కోణాల్లో డిఫరెంట్ గా చూపించుకోవాలని చూస్తోంది. గ్లామర్ పాత్రలు చేసేటప్పుడు కూడా, కేవలం ఆకర్షణకే పరిమితం కాకుండా, వాటిలో కంటెంట్ ఉండాలని ఆమె ఆలోచన. అందుకే, చిన్న పాత్రలు అయినా కథలో బలమైన అంశం ఉంటే వెంటనే అంగీకరిస్తుంది.

సోషల్ మీడియా ద్వారా కూడా ఈషా రెబ్బకి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అప్పుడప్పుడు తన ఫోటోషూట్ లతో, ప్రత్యేకమైన స్టిల్స్ తో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇటీవల అమ్మడు సెల్ఫీ ఫోటోను షేర్ చేసుకోగా అందులో స్టైల్ తోనే ఫిదా చేసింది. గ్లామర్ ఘాటు పెద్దగా లేకపోయినా అమ్మడు తన ఫ్యాషన్ లుక్ తో బ్యూటీఫుల్ హీరోయిన్ అనిపించుకుంటోంది. ఇక ఈషా చేసిన తాజా సినిమా "మామ మశ్చీంద్ర" అనుకున్న స్థాయిలో విజయం సాధించకపోయినా, ఆమెపై ఉన్న క్రేజ్ మాత్రం తగ్గలేదు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038